ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం / జాతీ వారికి మూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

బుధవారం 18 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 287
Wednesday 18 February 2026 | Vol.No 27 Issue No .287
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా

# హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవ విజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్







హైదరాబాద్,ఫిబ్రవరి17 : హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్

మిగతా2లో..

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు



- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి17 : రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో..

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

మిగతా2లో..



## ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్

- లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 5 లక్షల మందికి ఉద్యోగాలు
- ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణ
- 'బయో ఏషియా 2026' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి17 : ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్' గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే 'తెలంగాణ నెక్స్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026-

మిగతా2లో..

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

- వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా
- కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 :నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న

మిగతా2లో..

## కృత్రిమ మేధ కళ్లద్దాలు



- ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

ముంబై,ఫిబ్రవరి17 : భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై

మిగతా2లో..



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి17 : హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని

మిగతా2లో..

## లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం



- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
- బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సిఎం చర్చలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 :హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా2లో..

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్

మిగతా2లో..

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- ఛైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు



మహబూబాబాద్,ఫిబ్రవరి17 : ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో

మిగతా2లో..

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కెటిఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి17 : బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు,

మిగతా2లో..



## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుకు పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో

మిగతా2లో..

## కోవూరు సమస్యలు పరిష్కరించండి

- సిఎం చంద్రబాబును కోరిన వేమిరెడ్డి దంపతులు



అమరావతి,ఫిబ్రవరి17 : కోవూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తోడ్పాటు అందించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

మిగతా2లో..

## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

## కోవూరు సమస్యలు పరిష్కరించండి

సీఎం చంద్రబాబును కోరారు. మంగళవారం అమరావతిలోని సీఎం కార్యాలయంలో వారు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ పనులను త్వరితగతిన చేపట్టాలని సీఎంను కోరారు. ముదివర్తి – ముదివర్తి పాలెం వరకు కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గంగపట్నం, పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. బుచ్చిరెడ్డిపాలెం ÷ర్ స్టేషన్‌కు కావాల్సిన అదనపు సిబ్బందిని నియమించాలని సీఎంను కోరారు.

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

## ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్

2030)' రూపొందించామని మంగళవారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన 'బయో ఏషియా 2026' సదస్సు ఆయన వివరించారు. ఇప్పటి వరకు లైఫ్ సైన్సెస్ రంగంలో సప్లై కోసం మాత్రమే మన వైపు చూసిన ప్రపంచం ఇప్పుడు ప్రస్తుతం ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల కోసం చూస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చు కునేలా తెలంగాణను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ(పఖీఔం), జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు. గ్లోబల్ హబ్‌ల సరసన నిలిచిన ఏకైక భారతీయ నగరం హైదరాబాద్ అని అన్నారు. అందుకే... కేవలం ఉత్పత్తి చేయడమే కాకుండా, నేటి అవసరాలకు అనుగుణంగా కొత్త ఔషధాలను కనుగొనే కేంద్రంగానూ హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అలాగే... గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, ఆటోమేషన్ ఇన్ బయోలాజిక్స్ మాన్యుఫాక్చరింగ్, డేటా ఆధారిత ప్రెసిషన్ మెడిసిన్ , కంప్యూటేషనల్ బయాలజీ, బయో మాన్యుఫాక్చరింగ్ 4.నీ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్దిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిధిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్దిదారులను గుర్తించి ఆ లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్దిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్దిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు–2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్–3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ–ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷–లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

# తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ÷టైర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷–లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

## కృత్రిమ మేధ కళ్లద్దాలు

విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి. ఈ సంస్థ ఇప్పటికే సర్వం అక్షర్ , సర్వం స్టూడియో సారస్ వీ3 ని తీసుకువచ్చింది.

# సంపాదకీయం

## వన్యప్రాణులను కాపాడుకుందాం !


ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్య మృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికా రులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం? అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీ ప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవ వైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢ నిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# వైభవంగా సేవాలాల్ మహారాజ్ జయంతి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో ఫిబ్రవరి 18వ తేదీన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటన ద్వారా ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు నాగవరం లోని బంజారా భవన్ లో ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని గిరిజనులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు. జయంతి కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ స్థలంలో అవసరమైన వేదిక, సౌండ్ సిస్టం, కూర్చునే సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.



# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఐడి ఓసీలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి ఇంటర్ పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయని, పరీక్షలకు సమన్వయంతో పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో చేరుకునేలా సూచనలు చేయాలని తెలిపారు. పరీక్షల విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. జిల్లాలో ఇంటర్మీ పరీక్షల కోసం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాల ద్వారా 6,216 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 6,437 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 10 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన ఫర్నీచర్ ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని, ఎవరూ తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, వైద్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# సన్న వడ్లకు బోనస్ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు చిటమట రఘు ఏటూరు నాగారం మండల నాయకులు

ములుగు ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర)ఏటూరు నాగారం : మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రవి ఒక ప్రకటనలో మాట్లాడుతూ బోనస్ విడుదల చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి మండలికి మంత్రి సీతక్కకు రైతుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ రైతులు యాసంగి పెట్టుబడి



సహాయం కోసం ఎదురు చూస్తున్నారని, వర్షాకాలం వడ్లు అమ్మిన బోనసు డబ్బులు విడుదల కావడంపై హర్షం వ్యక్తం చేశారని వానాకాలంలో సన్న వడ్లు అమ్మిన 2.17 లక్షల మంది రైతులకు బోనస్ వచ్చినందుకు చాలా సంతోషించారని చేతిలో చిల్లిగవ్వలేని సమయాన ఆపదలో నేనున్నానంటూ ఆదుకున్న నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు




నిర్మల్ , ఫిబ్రవరి 17,(విజన్ ఆంధ్రా); మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ములుగు పట్టణ కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ములుగు ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పాల్గొని కేక్ కట్ చేసి ములుగు జిల్లా కేంద్ర ఆసుపత్రి లో పండ్ల పంపిణీ , అన్నదానం చేశారు. బడే నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు ను జిల్లా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి , జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి, దొడ్డిపెల్లి రఘుపతి, ఆకుతోట చంద్రమౌళి, కాకీ పురుషోత్తం, బేతి సతీష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు ,గోనెల భరత్, రేసోజు పద్మ వేణుగోపాల చారి, బైకని అనూష సాగర్, సర్పంచులు భూక్యా అమర్ సింగ్, రమేష్, ఉప సర్పంచ్ అన్న తిరుపతి,పార్టీ నాయకులు గరిగ రఘు, ముంజల బిక్షపతి ,కొల్ల వెంకన్న, పైడిమల్ల భాస్కర్, మాదం సాగర్, నాజర్ ఖాన్ , అంకుస్, యూనస్ జిల్లా ఇంచార్జి కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు ,రాజేష్, కుమార్ పాడియా, చంటి ,శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





మహాశివరాత్రి పర్వదిన మహోత్సవ వైభవ వేడుకలను పురస్కరించుకొని లింగోద్భవకాల అభిషేకం, పూజలు అందుకున్న అనంతరం విశేష అలంకారంతో దివ్య మంగళ స్వరూపుడై భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలను తీరుస్తున్న పేట్బషీరాబాద్ (అంగడిపేట) లోని మహిమాన్విత " శ్రీ దుర్గా చిదంబరం నటనేశ్వర పంచాయతన స్వామి". ( ఆకెళ్ళ. విశ్వనాథ్ )

# డిగ్రీ మొదటి సెమిస్టరీ ఫలితాల్లో రామక్రిష్ణ విద్యార్థుల విజయకేతనం....



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర): శాతవాహన యూనివర్సిటీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ (ఆర్25) ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. బీఎస్సీ విభాగంలో ఈర్నాల శృతి 9.64 జిపిఏ, పిట్టల ప్రవళిక 9.48 జిపిఏ, నేమూరి స్పందన 9.08 జిపిఏ, సారా ముస్తాక్ హుస్సేన్ 9.08 జిపిఏ, కైరం కొండ కీర్తన 9.04 జిపిఏ, బీకాం విభాగంలో మామిడిపల్లి పల్లవి 8.88 జిపిఏ, ముస్కాన్ 8.88 జిపిఏ, ఇప్పకాయల హరిణి 8.84 జిపిఏ, జేము హరిణి 8.84 జిపిఏ, రాచకొండ మాధవ్ 8.84 జిపిఏ, బిఎస్సి విభాగంలో కోదూరి రేణుక 8.76 జిపిఏ, శివరాత్రి వైష్ణవి 8.64 జిపిఏ, ధ్యావనపల్లి హర్షిత 8.52 జిపిఏ, నాగేల్లి వర్ష 7.44 జిపిఏ, బి బి ఏ విభాగంలో బత్తిని శ్రావణి 7.0 జిపిఏ , గుగ్గిళ్ళ శివాని 6.28 జీపీఏ సాధించారు. జగిత్యాల జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామక్రిష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కేశవ నగర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక మంగళ వారం నేరేడ్‌మెట్‌లోని కేశవ నగర్‌లో ఘనంగా నిర్వహిం చారు. బీఆర్ఎస్ నాయకు డు హేమంత్‌పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాచబోయిన సాయినాథ్, మాధవ్, శ్రీధర్, నిఖిల్ చింటూ, సాయిగౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్, వినాయక్ నగర్ డివిజన్ లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మించిన వేడుకను మంగళవారం కాకతీయ నగర్, వినాయక్ నగర్ డివిజన్ లలో తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంప చంద్రమౌళి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, బంగారు మల్లేష్ చారి, జగదీశ్ చారి, రాజు చారి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.. కేంద్ర మంత్రి బండి సంజయ్...

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను



అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభాలత పాల్గొన్నారు.

# మేకలపై చిరుత దాడి

అనంతపురం,ఫిబ్రవరి 17 : గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి**

**గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ములుగు ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి, గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం, మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచు లకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగ్‌పూర్‌లో 350 పడకల అత్యాధునిక కేర్ హాస్పిటల్

**-మహారాష్ట్ర సీఎం, కేంద్ర మంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాల మార్పిడి**



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : దేశంలోని ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థలలో ఒకటైన క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ నాగ్‌పూర్‌లో 350కి పైగా పడకలతో అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ కేర్ హాస్పిటల్ నిర్మాణానికి లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ పొందిందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర, మధ్య భారత దేశంలో నాణ్యమైన వైద్య సేవలను విస్తరించడంలో ఇది కీలక ముందడుగుగా నిలుస్తోందని అన్నారు. ఈ లెటర్ ఆఫ్ అక్సెప్టెన్స్ ను మహా మెట్రో, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ మధ్య, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, కేర్ హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ పవన్ కుమార్ సమక్షంలో మార్పిడి చేసుకున్నట్లు తెలిపారు. నాగ్‌పూర్‌లోని కస్తూర్చంద్ పార్క్ మెట్రో స్టేషన్ సమీపంలోని మహా-మెట్రో భూమిపై ఈ హాస్పిటల్ నిర్మించనున్నట్లు చెప్పారు. సుమారు రూ.600 కోట్ల పెట్టుబడితో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సదుపాయాలతో ఈ వైద్య సంస్థను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

## చలో సెక్రట్రియేట్ పోస్టల్ ఆవిష్కరించిన జేఏసీ నాయకులు




ఖమ్మం ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్స్ ను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ వాల్ పోస్టర్ను విడుదల చేసిన ఖమ్మం రీజియన్ జేఏసీ నాయకులు. డిమాండ్స్.... 1.. ఆర్టీసీని ప్రభుత్వంలో వీలనం చేయాలి 2.. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి..3. 2017 పే స్కేల్ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలి 4.. 2021 పే స్కేల్ను అమలుపరచాలి..5. ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పజెప్పాలి.6. ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి7 మహిళల పైన వేధింపులు ఆపాలి మహిళలకు ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల్లో కొద్దిగా డ్యూటీలు వేయాలి 8 ఆర్టీసీలో డి ఎం ఆఫీస్ ఆర్ఎం ఆఫీస్ ఏవో ఆఫీస్ ఖాళీలను భర్తీ చేయాలిరిటర్మెంట్ అయినా ఉద్యోగులకే సెటిల్మెంట్ ఎమ్మటే చేయాలి వారికి రావలసిన బకాయిలు చెల్లించాలి ఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించాలి గుర్తింపు ఎన్నికలు జరపాలి అయ్యర్ పెన్షన్ అప్లై చేసుకున్న కార్మికులకి డిమాండ్ నోటీసు రాని వారి అందరికీ డిమాండ్ నోట్స్ ఇప్పించాలి బెడ్ విన్నర్ స్కీమ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలిఉద్యోగస్తులకు ఉద్యోగభద్రత కల్పించాలి. తదితర డిమాండ్లతో ఈ నెల 24వ తారీఖు నాడు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడిని కార్యక్రమంలో పిలుపునివ్వడం జరిగింది ఈ పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం ఖమ్మం రీజియన్ ఖమ్మం డిపో జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ వాల్పోస్టర్ను విడుదల చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశించి ఖమ్మం రీజియన్ జేఏసీ కన్వీనర్ పిల్లి. రమేష్ కో కన్వీనర్ ఎల్ ఆర్ కే రావు, ఖమ్మం డిపో నాయకులు బి బుచ్చిబాబు గారు ఖమ్మం డిపో నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు... చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాము.

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముదిరాజ్ నాయకులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మేయర్ పదవిని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గుమాల మమత శ్రీనివాస్ ముదిరాజ్ కు అవకాశం కల్పించడం పట్ల జిల్లాలోని ముదిరాజ్ సామాజిక నాయకులు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం తెలంగాణ చౌరస్తాలోని జగ్జీవన్ రాం చౌకువద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మైత్రి యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల గుర్తించి పదవులను కట్టబెట్టడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పించడం ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని పెంచడమేన్నన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ముదిరాజులకు రాజ్యాంగపరంగా వచ్చే పదవులను అందించడం అభినందనీయమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు స్థానం కల్పించడం పట్ల ముదిరాజుల ఆత్మ గౌరవాన్ని పెంచడంతోపాటు రాజకీయంగా కూడా బలోపేతం చేసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, రాకేష్ పటేల్ ,పరమేశ్వర్, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దర్గా ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలి

**కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .చుక్కయ్య పిలుపు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ): కాజీపేట మండలంలోని 48వ డివిజన్ దర్గా ప్రాంత సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చుక్కయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు దర్గా ఏరియా పార్టీ సమావేశం పార్టీ నాయకులు తొట్టె మల్లేశం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ,, దర్గా ప్రాంతంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి 3ఏండ్లుగా పూర్తి కావడంలేదని రైల్వే శాఖ అభివృద్ధిని నిర్మిస్తున్నప్పటికీ భూ సేకరణ చేయకపోవడం వలన ప్రైవేటు వ్యక్తులు భూమిని ఇవ్వకపోవడం వలన ఆ బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని భూమిని ప్రభుత్వం వెంటనే సేకరించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంతం వాసులకు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు, దర్గాలోని ఈ రైల్వే గేట్ గుండా నిత్యం రెండు వందల పైగా రవాణా, వాణిజ్య రైళ్లు ప్రయాణిస్తుంటాయని రైళ్ల రాకపోగల వలన గేటు పడటం వలన అత్యవసర పనుల మీద వెళ్లవలసిన ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు రవాణా సౌలభ్యం కొరకు వెంటనే ఈ బ్రిడ్జిని పూర్తి చేయాలని అన్నారు. అలాగే దర్గా చెరువు మత్తడి బట్టుపల్లి వైపుకు వెళ్లే రోడ్డు మీద నుండి ప్రవహించడం వలన వర్షాకాలంలో వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ మత్తడి వద్ద ఒక బ్రిడ్జిని నిర్మించాలని అన్నారు, దర్గాలోని అన్ని వాడలకు అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లు, అన్ని రకాల పెన్షన్లు అర్హులైన వారందరికీ అందించాలని అన్నారు.ఈ ప్రాంతంలోని సమస్యలను అధ్యయనం చేసి సమస్యలు పరిష్కారమయ్యే వరకు సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు, ఈ సందర్భంగా పలువురు, పార్టీ సభ్యులు సానుభూతిపరులు ఈ ప్రాంతంలోని ప్రతి సమస్యను పరిష్కరించాలంటే మనకు కూడా అధికారం ఉండాలని రాబోవు కార్పొరేషన్ ఎలక్షన్లలో ఈ 48వ డివిజన్ నుండి సిపిఎం పార్టీ అభ్యర్థిని పోటీ చేయించి కార్పొరేటర్ గా గెలిపించుకోవాలని అందుకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పరిశీలించాలని కోరగా, పార్టీ సభ్యులు, సానుభూతిపరులతో మరొకసారి సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై చర్చిద్దామని 48వ డివిజన్ లో పార్టీని బలోపేతం చేసి రాబోవు కార్పొరేషన్ ఎన్నికలలో పోటీకి సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు చుక్కయ్య పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, పార్టీ సభ్యులు మేక మల్ల బాబు, మంద సుందర్, మానుపాటి ఎల్లయ్య, తాళ్ల పెంటయ్య, జన్ను కొమురయ్య, ఆరూరి సురేష్, తాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

**పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్..**



సూర్యాపేట ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహిళా, శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువు పరిశీలించి పోషక లోపం ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలో పిల్లల కి ప్రత్యేక నూతన ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేసి పోషన్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వయో వృద్ధుల మెయింటెనెన్స్ కేసులు, సమస్యలు పరిష్కరించాలనీ మహిళాల పట్ల ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా చట్టాల పై అవగాహన కల్పించాలని అయన అన్నారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా శిశు సంరక్షణ ,ఉమెన్ వెల్ఫేర్, వయో వృద్ధుల గురించి చేయవలసిన వివిధ విషయాల పై సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాల లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ , రిపేర్స్ తొందర గా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహరావు , సూపరింటెంట్, జి.హుస్సేన్, డిసిపివో రవి కుమార్, ఏఫ్.ఆర్.వో బి.వినోద్ కుమార్, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ - 2026 లో ' షైన్ ' ప్రభంజనం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ): జేఈఈ మెయిన్స్ -2026 ఫలితాలలో 95.23, 95.22 పర్సన్టైల్స్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, ఆరూరి కవిత, మూగుల రమేష్లు సంయుక్తంగా తెలియజేశారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్, అడ్వాన్స్ మరియు నీట్లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సన్టైల్ సాధించిన ఎమ్. ప్రశాంతి-95. 23 (260310378274), ఎమ్.దీక్షిత - 95.22 (260310461749), రూపశ్రీలక్ష్మి -94. 51 (260310231876), ఆర్. సౌరభ్ వర్మ - 94.23 (260310210843), కె.అభిలాష్ -92.38 (260310551812), వి.మాధురి-92.11 (260310590178), జి.సిద్దు - 92.09 (260310265638) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సెన్టైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ శ్రీ. మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటీ కో-ఆర్డినేటర్ . మూగుల రమేష్ యాదవ్ ,కళాశాలల ప్రిన్సిపల్స్ . మారబోయిన రాజు గౌడ్ , . శ్రీనివాస్ , ప్రశాంత్ , అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

మధిర,పిబ్రవరి17(విజన్ ఆంధ్ర) : మంగళవారం మాజీ ముఖ్య మంత్రివర్యులు కలవకుంతళ చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మదిర నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మదిర నియోజకవర్గ కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మధుర నియోజకవర్ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు కేక్ మరియు స్వీట్ జరిగింది. ఈ



కార్యక్రమంలో మధిర నియోజకవర్గ వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై కెసిఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫేనోమ్ కేర్స్ కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమం



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : అప్లైడ్ ఏఐ సంస్థ ఫెనమ్(ఫేనోమ్) తన ప్రత్యేక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కార్యక్రమం ఫెనమ్ కేర్స్(ఫేనోమ్ కేర్స్) ద్వారా, బయిరెడ్డి ఫౌండేషన్(బయిరెడ్డి ఫౌండేషన్) భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో విస్తృత స్థాయి కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించినట్లు ఫెనమ్ సంస్థ హెచ్ఆర్, టీఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు 750 మందికి పైగా లబ్ధిదారులకు అవసరాల ఆధారిత సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అధిక ప్రభావం కలిగించే, స్పష్టమైన ప్రయోజనం చేకూర్చే వనరులను అందించడంపై దృష్టి సారించిందన్నారు. కార్పొరేట్ సీఎస్ఆర్ నిధులు, ఉద్యోగుల స్వచ్ఛంద విరాళాల సమ్మేళనంగా సమీకరించిన రూ.5 లక్షల మొత్తాన్ని నాలుగు ప్రధాన వర్గాల అవసరాలకు అనుగుణంగా సరఫరాలను కొనుగోలు చేసి పంపిణీ చేయడానికి వినియోగించినట్లు చెప్పారు.

## ఐబొమ్మ రవికి బెయిల్.. కానీ ఒక కండీషన్ !




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 17( విజన్ ఆంధ్ర ): ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే షరతులతో కూడిన బెయిల్ ఇస్తున్నట్లు కోర్టు తీర్పు వెలువరించింది. ప్రతి రోజూ పోలీసు స్టేషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. పాస్ పోర్ట్ సరెండర్ చేయాలని కోర్టు ఆదేశించింది. దేశం విడిచి వెళ్లొద్దని షరతు పెట్టింది. ఇంటర్నెట్ వినియోగించకూడదని, ఒకవేళ ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. ఐబొమ్మ రవికి బెయిల్ మంజూరు.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు ప్రతి రోజూ సీసీఎస్ ఎదుట హాజరుకావాలని ఆదేశం. ఐబొమ్మ రవి తన పాస్‌పోర్ట్‌ను కోర్టులో సరెండర్ చేయాలన్న కోర్టు . దేశం విడిచి వెళ్లొద్దంటూ ఆంక్షలు విధించిన కోర్టు. ఇంటర్నెట్‌ను వాడొద్దని, వాడాలనుకుంటే పోలీసుల అనుమతి తీసుకోవాలన్న కోర్టు. సినిమా పైరసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఐబొమ్మ రవి.రవి టెలిగ్రాం యాప్ ద్వారా సినిమాలను కొనుగోలు చేసి, వాటిని ఐబొమ్మ సైట్‌శ్రీలో రిలీజ్ చేస్తున్నట్లు బయటపడింది. సైట్‌లో సినిమా క్లిక్ చేయగానే యూజర్లను మ్యాట్రిమోని, బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు మళ్లించేలా 15కు పైగా యాడ్ నెట్‌వర్క్‌లను లింక్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. మన దేశంలోని ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా వచ్చిన డబ్బును రవి క్రిప్టో కరెన్సీగా మార్చి విదేశాలకు పంపించాడని విచారణలో వెల్లడైంది..

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 25 నుండి ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 17,(విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి అన్ని శాఖల వారితో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగునని, మొదటి సంవత్సరం విద్యార్థులు 4158, రెండో సంవత్సరం విద్యార్థులు 4129, మొత్తం 8287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగునన్నారు. పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల వారు సహకరించాలన్నారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి, ప్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని విద్యార్థులకు సీసీ కెమెరా నిఘా లో పరీక్షలు నిర్వహించబడునని అన్నారు.విద్యార్థులు కళాశాల లాగిన్ లో హాల్ టికెట్లను తీసుకొన వచ్చున్నారు.హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా హాజరు కావచ్చున్నారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో పోలీస్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, డి ఎం హెచ్ ఓ, పోస్టల్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

**పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని కోరిన మంత్రి తుమ్మల**
**-తిరుమలలో తెలంగాణ రాష్టానికి 5 ఎకరాల స్థలం కేటాయింపుకు విజ్ఞప్తి**
**- ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి.**
**- తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగుదాం**
**- ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85% నిధులను విడుదల చేయాలని మంత్రి అభ్యర్థన**
**సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయండి**
**భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరిన మంత్రి తుమ్మల.**



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్‌లూమ్స్ & టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధిచిన సాగునీటి వసతులు, భక్తులు మరియు ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు. రాష్ట్ర పునర్విభనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్లేవ్‌లా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు వంటి అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటం వల్ల దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ చర్య కీలకమని తెలిపారు. అదే విధంగా, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75%) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి అని తెలిపారు. ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడలో జరిగిన ఈ నష్టం భవిష్యత్తులో భారీ ప్రమాదానికి దారితీయొచ్చని పేర్కొన్నారు. కరకట్టలోని ఆ భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరతను తగ్గించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 19న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం, ఫిబ్రవరి -17( విజన్ ఆంధ్ర): జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం పేటీఎం సేల్స్ & సర్వీస్, ఖమ్మం నందు ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 19న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20-40 సంవత్సరాల వయస్సు, ఎస్ఎస్సి/ఇంటర్/డిగ్రీ అర్హత కలిగి ఖమ్మంలో పని చేసే విధంగా సేల్స్ అండ్ సర్వీస్ లో 100 ఉద్యోగాల భర్తీ కొరకు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారికి నెలకు వేతనం 15 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. వివరాల కొరకు హెచ్ఆర్ ను మొబైల్ నెం. 8185863275, 9866771213 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటుకోవాలి

### విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు.. కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి బస్సు ప్రారంభించారు





భూపాలపల్లి జిల్లా 16 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ (సమగ్ర శిక్ష) ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు జిల్లా విద్యాశాఖ తరపున బయలుదేరిన విద్యార్థుల బస్సును కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు వివిధ మండలాల నుండి మొత్తం 26 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, 7 మంది తల్లిదండ్రులు బయలుదేరారు. జిల్లా తరపున పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, జిల్లా సమీకృత విద్య కోఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్యామల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, మరియు ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్దితరులు పాల్గొన్నారు.

## పత్తి అమ్మేవారు కిసాన్ స్లాట్‌లో బుక్ చేసుకోవాలి: ప్రవీణ్ రెడ్డి

భూపాలపల్లి జిల్లా 17 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భారత పత్తి సంస్థ వారి యొక్క మద్దతు ధర కొనుగోళ్లు 21.02.2026 తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా నిలిపివేయబడునని, భారత పత్తి సంస్థ వారు, సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ద్వారా తెలియజేసినారు. ఇట్టి సందర్భంగా భూపాలపల్లి జిల్లాలోని పత్తి రైతులందరూ, ఇప్పటి వరకు పత్తిని అమ్ముకోకుండా ఉన్న వారెవరైనా, 20.02.2026 లోగా అందుబాటులో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రానికి కాపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుక్ చేస్కొని వెళ్ళి విక్రయించాల్సిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారి అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## 2 తులాల పుస్తెలతాడు లాక్కెళ్ళిన దొంగ



భూపాలపల్లి జిల్లా 17 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి నియోజకవర్గశీ గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లో ఒద్దుల ప్రమీల అనే వృద్ధురాలు మెడలో నుండి 2తులాల పుస్తెలతాడు లాక్కెళ్ళిన గుర్తుతెలియని దొంగ. అర్థ రాత్రి బహిర్భూమికి బయటికి వచ్చిన వృద్ధురాలిపై దాడి చేసి నోటీలో గుడ్డ కుక్కి చోరీ. బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన గణపురం పోలీసులు.

## 19న ఉద్యోగ మేళా

### - ఉపాధి కల్పన అధికారి మైత్రి ప్రియ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో 17 (విజన్ ఆంధ్ర): జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం,నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో 19న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు 4 ప్రైవేట్ సంస్థలలో (200) ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించబడుతోందని జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ సమీపంలోని 4 ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగం చేయుటకు ఆసక్తి ఉన్నా యడల, మీరు ఌాజ, ఇంటర్, డిగ్రీ, ITI & ఫార్మసి ఉత్తీర్ణులై, సర్టిఫికెట్లతో మరియు 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులు, ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ బయోడేటా ఫారమ్ తో"జాబ్ మేళా" కు హాజరు కావచ్చు,జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, పిల్లలమర్రి రోడ్డు, మహబూబ్నగర్ నిర్వహించబడుతుంది. ఎంపికైన అభ్యర్థులకు వివిధ పోస్టులకు నెలకు రూ.15,000/-నుండి రూ.20,000/- వరకు జీతం చెల్లించబడుతుంది. ఇతర వివరాల కోసం, ఉపాధి కార్యాలయ సిబ్బందిని ఈ క్రింది ఫోన్ నంబర్లలో . 9948568830, 8919380410. సంప్రధించాలని కోరారు.

## ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ గారి 72వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి.**



భూపాలపల్లి జిల్లా 17 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ గారి 72వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని కేక్ కట్ చేసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు. భూపాలపల్లి మున్సిపాలిటీ లోని 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల వేంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఒక్క సంవత్సరం ఉచితంగా డిష్ కనెక్షన్ (కెబుల్ టివి) అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇది న్యాయ సమర్థమైంది ధర్మమైనటువంటి కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడమేనని, సబండ వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా,నేడు ప్రతిపక్ష నాయకుడిగా మన నాయకుడు కొనసాగుతున్న విషయం మన అందరికి తెలుసు. చాలా మంది నాయకులు వస్తుంటారు కానీ అందరికంటే భిన్నంగా ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా ప్రజల యొక్క హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ముఖ్యంగా మన ఇంట్లో ఆడపిల్లలు నీళ్ల కొరకు సుదూర ప్రాంతాలకు పోయి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండకూడదు అని ప్రతి ఇంటిలో స్వచ్ఛమైనటు వంటి గోదావరి, కృష్ణా జలాలు ఇవ్వాలనే సంకల్పంతోటి చేపట్టినటువంటి కార్యక్రమమే మిషన్ భగీరథ కార్యక్రమం. నేడు హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిది. ఈరోజు మన రాష్ట్రానికి చెందిన వాళ్లే కాదు భారతదేశం నుంచి వచ్చిన అనేక మంది వ్యక్తులు ఇక్కడ ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉపాధి పొందుతూ స్థిరపడ్డారు. హైదరాబాద్ నగరం ఈరోజు బాగా అభివృద్ధి చెందుతున్నటు వంటి నగరాలతో పోటీపడే స్థాయికి వచ్చింది. ముఖ్యంగా రైతుల గురించి చాలా రాజకీయ పార్టీలు మాటలు చెప్పినయి కానీ ఎవరు కూడా చేయని విధంగా మొట్ట మొదటి సారిగా రైతు నాయకుడిగా ఉన్నటువంటి కేసీఆర్ ఏ నాయకుడు విన్నవించకుండానే, ఆయనే ఒక్కరైతుగా అలోచించి ఎకరానికి పదివేల రూపాయల రైతుబంధు ఇచ్చి రైతుల పాలిట రైతు బాంధవుడయ్యాడు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రెండు వేల పెన్షన్ ఇచ్చి పెద్దకొడుకు అయ్యాడు. ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ రూ. 1,00,016/-ఇచ్చి మేనమామ అయిండు. చరిత్రలో నిలిచిపోయే పరిపాలన చేసి ప్రజల మనస్సు గెలుచుకున్న కేసీఆర్ ఆ భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని,ఆయన పరిపాలనలో తెలంగాణ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుతూ వారికీ భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజల తరుపున కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఖమ్మంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మం, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.


## ప్రమాణ స్వీకారం చేసిన 30 మంది కౌన్సిలర్లు

### చైర్మన్ గా బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం









భూపాలపల్లి జిల్లా 16 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ తారీకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకున్నది. ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీకి 16 సీట్లు, బిఆర్ఎస్ పార్టీకి 10 సీట్లు బిజెపికి రెండు సీట్లు సిపిఎం ఒకటి సీటు ఇండిపెండెంట్ ఒక సీటు గెలుచుకున్నారు. కాంగ్రెస్కు పూర్తి మెజార్టీ రావడంతో ఈ ఎన్నిక సులభమైంది. గెలిచిన వారందరినీ ఎమ్మెల్యే ఘంట సత్యనారాయణ రావు అవినీతించారు మరియు చైర్మన్ బుర్ర కొమరయ్యను వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కిఇద్దరికి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భూపాలపల్లి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచి భూపాలపల్లి లో అత్యధికంగా కౌనసల్ గెలిపించి విజయం తీసుకొచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విజయం మాది కాదు ప్రజలది ఈ విజయం తో మాకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నిజాయితీగా అవినీతి తావు లేకుండా అభివృద్ధిలో దూసుకుపోతున్నటువంటి భూపాలపల్లి మున్సిపాలిటీని ఇంకా రెట్టింపులు అభివృద్ధి చేసి ప్రజలకు కవచంగా ఈరోజు అండగా నిలబడమే కాకుండా అభివృద్ధి చేసే వాళ్ళ గౌరవాన్ని కాపాడుతా నిజాయితీగా పనిచేస్తామని తెలియజేస్తూ భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలందరికీ కూడా కార్మికులకు అదే విధంగా వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకి భూపాలపల్లి మున్సిపాలిటీ మరి అన్ని వర్గాల ప్రజలకు పత్రిక మీడియా సోదరులతో ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు



సత్తుపల్లి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సారధ్యంలో సత్తుపల్లి నూతన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం మరియు వైస్ చైర్మన్ సుమలత తో పాటు మిగతా కౌన్సిలర్లు కూడా మంత్రి తుమ్మల అభినందించారు కరీంనగర్ ఇంచార్జ మంత్రిగా ఉన్న తుమ్మల సత్తుపల్లి ప్రచారానికి వచ్చి తమ తరపున ప్రచారం నిర్వహించినందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి తుమ్మలకు తమ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మరియు డాక్టర్ రాఘమయి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి పట్టణం ఎప్పుడు గ్రీన్ అండ్ క్లీన్ గా ఉండాలని ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని త్రాగునీరు పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు పదవులను బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమముగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల వారిని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రేపు భూపతి చంద్ర స్మారక కథానికల పోటి-26 పురస్కారాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : భూపతి చంద్ర స్మారక కథానికల పోటీ-2026 పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈనెల 19న సాయంత్రం ఆబిడ్స్ తెలంగాణ సారస్వత పరిషత్తు దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సి.ఎస్.రాంబాబు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్.ఎల్.కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.8 వేలు, తృతీయ బహుమతిగా రూ.6 వేలు నగదు బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులుగా అయిదుగురు రచయితలకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి తెలుగు కన్వీనర్ ప్రొ.సి.మృణాళిని, విశిష్ట అతిథిగా సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్, గౌరవ అతిథిగా మహమ్మద్ ఖదీర్ బాబు, ఆత్మీయ అతిథిగా ప్రముఖ రచయిత బి.నర్సింగ రావు, సినీ దర్శకులు, సాంస్కృతిక ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
టి.జి లిమిటెడ్ యొక్క దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్/ఓపెన్ టెండర్ పేపర్ నోటిఫికేషన్
RRZ-17/2025-26
RR జోన్‌లోని వివిధ పనులలో ఇంటర్‌లింకింగ్ లైన్లు మరియు సివిల్ పనుల కోసం Sp.No. 44, 45, 46 (ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది), 47 (ఎస్టీలకు రిజర్వ్ చేయబడింది) & 48/2025-26 లతో టెండర్ల కోసం అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
వివరణాత్మక నోటిఫికేషన్, స్పెసిఫికేషన్ మరియు డిజిటల్, సర్టిఫికెట్ గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి www.tender.telangana.gov.in ని సందర్శించండి.
Sd/
చీఫ్ ఇంజనీర్
ఆపరేషన్, రంగారెడ్డి జోన్,
KPHB కాలనీ, హైదరాబాద్.
DIPR RO.NO.15429-PP/CL/ADVT/1/2025-26 DT:17-2-2026

# ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 విజన్ (ఆంధ్ర): కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. మున్సిపాలిటీ చేజారిందన్న ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని, ప్రజాప్రతినిధి హోదాను మరచి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఎమంగళవారం కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, డిసిసి మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేశారు. ఎషబ్బీర్ అలీపై ఆరోపణలు చేస్తే సహించం.ఎప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. షబ్బీర్ అలీ వారి కుటుంబ సభ్యులు చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేశారు తప్ప, ఎవరినీ బెదిరించి కబ్జాలు చేయలేదు.షబ్బీర్ అలీకాలి గోటికి కూడా సరితూగని వ్యక్తివి, నీవు చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలి. మర్యాద తప్పితే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్తారు“ అని హెచ్చరించారు.

ఎమ్మెల్యే 'కబ్జాల' చిట్టా ఇదే.. (ఆధారాలతో సహా)!

ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గత చరిత్రను సాక్ష్యాధారాలతో సహా కాంగ్రెస్ నాయకులు ఎండగట్టారు,ఎరిటైర్డ్ ఉద్యోగుల భూమి కబ్జా తన విద్యాసంస్థ పక్కన ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టారని,



కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయకుండా 30 వేల గజాల భూమిని బెదిరించి 3 వేల గజాలకు తగ్గించలేదా? అని ప్రశ్నించారు.ఎకర్షక్ విద్యాసంస్థల కుంభకోణం: రైతుల బిడ్డల కోసం సేకరించిన 260 ఎకరాల భూమిని అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి దారదత్తం చేసి, ఆ భూములను బ్యాంకులో కుదవపెట్టి రూ. 7 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు.ఫోర్జరీ సంతకాలపై కోర్టు కేసులు ఉన్న విషయం గుర్తు చేశారు.ఎజపాన్ పర్యటన మిస్టరీ: “మూడు నెలల క్రితం జపాన్ పర్యటన వెనుక అసలు కథ ఏంటి? అక్కడ ఏం చేశావో సెకండ్ ఎపిసోడ్‌లో నీ బండారం బయటపెడతాం“ అని హెచ్చరించారు.ఎరోడ్డు నిర్మాణం వెనుక కమీషన్లు: టేకిరియాల్ నుండి లింగాపూర్ 100 ఫీట్ల రోడ్డును ఎమ్మెల్యే కాకముందు అడ్డుకున్న వ్యక్తివి, ఇప్పుడు ముందుండి ఎందుకు వేయిస్తున్నావు? అందులో నీకు ఎంత ముట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరస మోసాలు – బెదిరింపులు

ఎమ్మెల్యే తన సొంత మిత్రులను, వ్యాపార భాగస్వాములను కూడా వదలలేదని నాయకులు ఆరోపించారు .టీవీ కేబుల్ నెట్వర్క్ పేరుతో పార్టీ నాయకులను నట్టేట ముంచారని.ఎఅశోక్ నగర్ కాలనీకి చెందిన ఒక అమాయకుడి ఇంటి కాగితాలు బ్యాంకులో పెట్టి రూ. 20 లక్షల అప్పు చేసి, తీర్చలేక పారిపోయారని.ఎఅంతంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 146లో 1 ఎకరం 12 గుంటల భూమిని 'రైస్ పుల్లింగ్' పేరుతో నరసింహారెడ్డి అనే వ్యక్తిని మోసం చేసి కబ్జా చేశారని బాధితులు వాపోతున్నారని తెలిపారు.ఎదమ్ముంటే సీఎస్ఐ గ్రౌండ్‌కు రా!

“అధికారులకు నోటీతో కాదు చేతితో పని చెప్పా అంటున్నావు..నాపై ప్రెస్ మీట్ పెడితే కొడతా అంటున్నావు.. దమ్ముంటే రా! ఎవరిని కొడతావో, ఎక్కడికి రమ్మంటావో చెప్పు.. 'మేము సిద్ధం'“ అంటూ కాంగ్రెస్ శ్రేణులు బహిరంగ సవాల్ విసిరారు.ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలే నీ బట్టలు ఊడదీసే రోజు దగ్గరలోనే ఉందని, నిన్ను ఎగ్గరట్టకు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు అంజద్, మాజిద్, లద్దు, సిద్దిక్, కెల్లెం సత్యం, యూనిస్, వాజిద్, అనంతరెడ్డి, గంప ప్రసాద్, జమీల్, విద్యార్థి నాయకులు సందీప్, చందు, తుడుము ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో నేడు ఉచిత వైద్య శిబిరం


సంగారెడ్డి, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ), ఫిబ్రవరి 17: జోగిపేట ఏరియా ఆసుపత్రిలో నేడు బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మంగళవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత రావు తెలిపారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.. శిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు చికిత్స అందిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంతరావు కోరారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# కాకతీయ మెడికల్ కళాశాలలో టెండర్లకు ఆహ్వానం

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ): కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో కెమికల్స్ రి ఏజెంట్స్ సరఫరా చేయుటకు సరఫరాదారుల నుండి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. టెండర్ దరఖాస్తు ధర 2000 రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ప్రిన్సిపల్ కే ఎంసీ హనుమకొండ వారి పేరట చెల్లించవలెను. ఈ మొత్తం తిరిగి చెల్లించబడదు. టెండర్ దరఖాస్తు విక్రయం కేంద్రాలు మూడు ఫిబ్రవరి నుండి 11 మార్చి వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు. టెండర్ తెరవబడి న తేదీ16 మార్చి2026 న ప్రిన్సిపాల్ కాకతీయ మెడికల్ కళాశాల లో టెండర్ తెరవబడును. ఈ ఎండి మొత్తం పడివేల రూపాయలు ప్రిన్సిపాల్ కెఎంసి హనుమకొండ వారి పేరిట చెల్లించవలెను ఇవి తిరిగి ఇవ్వబడును. పూర్తి వివరాలు ఉఉఉ.ఎఎంసి.ఎడ్యు.ఇన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ కెఎంసి హనుమకొండ ఒక ప్రకటనలో తెలిపారు.

# సన్న వడ్లకు సంబంధించి 64 వేల మంది రైతులకు బోనస్ చెల్లింపు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, ఫిబ్రవరి– 17 ( విజన్ ఆంధ్ర): ఖరీఫ్ 2025–26 సీజన్ కు సంబంధించి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్య కొనుగోలులో మద్దతు ధర తో పాటు సన్న వడ్లకు క్వింటాలు కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో 2025–26 ఖరీఫ్ సీజన్ కు గాను 64 వేల 93 మంది రైతులకు 175 కోట్ల 69 లక్షల రూపాయలు సన్న వడ్లకు బోనస్ క్రింద వారి వారి ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చింతకాని మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



(చింతకాని, ఫిబ్రవరి 17: విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి వెంకటరామయ్య మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జరిగిందన్నారు ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన నేత కెసిఆర్ అని,2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నడుం బిగించి ఒక ఉద్యమ పోరాటం చేసి 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తద్వారా తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టి తనను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని నెపంతో రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ నాయకులు మీరా సాహెబ్, మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరావు, వంకాయలపాటి సత్యం, బండి రామారావు, షేక్ మదర్ సాహెబ్, కోపూరి నవీన్, కొల్లి బాబు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంబంధించిన గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన బండారి అనూష సతీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన గుడిహత్నూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఆడేశీల. ఆమె వెంట మాజీ చైర్మన్ ముండే గణేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ససాని మాధవ్ , మెహితే మారుతీ, ఎంఐఎం మండల అధ్యక్షులు హర్షద్ ఖురేషి , యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోలంకే భీవాజీ, సమీర్ ఖాన్, ఆడే జైపాల్, పవార్ ప్రకాష్, ఆడే క్రాంతి కుమార్ ఉన్నారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణం పరీక్షలు రాసేలా పగడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులనుఆదేశించారు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 17: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలమంగళవారం సమీకృత జిల్లాకార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లు, నిర్వహణ గుర్చి సంబంధిత శాఖల అధికారులకు జూమ్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లాలో ఈ సంవత్సరం 20 వేల 41 మంది ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 42 పరీక్ష కేంద్రాల ద్వారాపరీక్షలురాయనున్నారనిఅన్నారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 9946 మంది మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు 10095 పరీక్షలకుహాజరుకానున్నారని తెలిపారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే చేయడం జరిగిందని పరీక్షలను ప్రశాంతంగానిర్వహించేందుకు వివిధశాఖల కేటాయించిన విధులను 100%నిర్వహించాలని సూచించారు.విద్యార్థుల సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి రూరల్ ప్రాంతాల నుండి ఉదయం 7 గంటల నుండే ప్రత్యేక బస్సులు నెయ్యాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.42 పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరా పనిచేయాలని అన్ని గదుల్లో మంచి వెలుతురు వచ్చేలా ఏర్పాటు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 వరకు ఎలాంటి కోరత లేకుండా విద్యుత్ సరఫరా చెయ్యాలా విద్యుత్ అధికారులను ఆదేశించారు.అన్ని సెంటర్ లో మెడికల్ క్యాంపు లు పెడుతూ ఒక ఏఎన్ఎం ను శిబిరంలో పెట్టాలని డి ఏంఓ అండ్ ఎచ్ ఓ ను ఆదేశించారు. అన్ని సెంటర్ లో ఎక్కడ కూడా ఇన్విజిలేటర్ కొరత రాకుండా ఎస్ జీ టి ఉపా ధ్యాయులను కేటాయించాలని డిఈఓ ను ఆదేశించారు.అన్ని భద్రత చర్యలు, స్ట్రాంగ్ రూమ్ చుట్టు సెక్యూరిటీ పరీక్ష కేంద్రాలకు ఆయా రూట్ వారిగా పేపర్ లు పరీక్ష సెంటర్ కు చేర్చేందుకు ఎస్కార్ట్ ఇవ్వాలని జిల్లాలో 163 ఆఫ్ బిఎన్ఎస్ చట్టాన్ని అమలు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అందరూ అధికారులుసమన్వయంతో ఇంటర్మీడియట్ పరీక్షలనుపకడ్బందీగానిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళా శాఖ ఆధ్వర్యంలో రమజాన్ స్వాగత సభ



ఖమ్మం, ఫిబ్రవరి 17( విజన్ ఆంధ్ర ) : దివ్యఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకూను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు నసీరా ఖానమ్ సాహెబా అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన స్థానిక ఉర్దూ ఘర్ షాదీఖానా నందు నిర్వహించిన రాబోయే రమజాన్ నెలను పురస్కరించుకొని రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివ్యఖుర్ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంథమన్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంథమే దివ్య ఖుర్ఆన్. అల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన ఆధ్యాత్మిక సారం. ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంథం. ఈ మాసంలో అధికంగా ఖుర్ఆన్ ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలి దైవందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖురఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్ఆన్ గ్రంథమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తు కాదని ఆయన అన్నారు. అనంతరం జమాఅతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ సభ్యురాలు అర్జుమన్ రిజ్వి సాహెబా మాట్లాడుతూ రంజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మానవారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నామో మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు. అనంతరం జమాఅతె ఇస్లామీ హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియా అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్నేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్హానా రమజాన్ నెల గొప్పతనం మరియు మహిళలు పాటించవలసిన నియమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదఫ్ ,కో కన్వీనర్ జహిరా, సెంట్రల్ ఉపాధ్యక్షురాలు షాజియా , సభ్యులు సైదా భాను , గౌసియా , వహీదా , ఆరిఫా, అతియా, సమీనా , రాఫియా, ఖానిమ్ షాహిన్, నస్రీన్ , నసీమున్నిసా,తస్లీమ్ సుల్తానా, అలీజా సల్మా , అఫ్‌రోజ్, నూరీ అఫ్జ , ఆయిషా , సుమయ్య, ఫర్హానా,ఫాతిమా, సీమా అతహర్, సల్మా అఫ్ రోజ్, నూర్జహాన్, షబానా, సబిహా మరియు మహిళలు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో 'రెజోనెన్స్' విజయ భేరి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ):నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తాజాగా ప్రకటించిన జె.ఇ.ఇ. మెయిన్–2026 సెషన్–1 ఫలితాల్లో వరంగల్ రెజోనెన్స్కు చెందిన 13 మంది విద్యార్థులు 99 కంటె ఎక్కువ పర్సంటైల్, 69 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన మరియు 141 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైన స్కోర్ సాధించి ఎప్పటిలాగే రెజోనెన్స్ సత్తా చాటారు. 2. 5 ౦ (260310653522) 99.93
25. (260310339623) 99.78
పి. కార్తికేయ (260310124476) 99.76 పర్సంటైల్
2. గి (260310041885) 99.73
(260310386378) 99.70
3. శ (260310757255) 99.68
పై. సాత్విక (260310124456) 99.65 పర్సంటైల్
(260310405614) 99.36
(260310262227) 99.34
3. శ (260310128622) 99.21
3. శఢ (260310129007) 99.18
25. (260310009384) 99.15
యం. సాత్విక్ రెడ్డి (260310791306) 99.02 పర్సంటైల్ సాధించారు.వీరే కాకుండా చాలా మంది రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు జె.ఇ.ఇ. అడ్వాన్స్ పరీక్ష అర్హత పొందటానికి అవసరమైన పర్సంటైల్తో పాటు ప్రతిష్టాత్మక ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించడానికి కావాల్సిన పర్సంటైల్ సాధించారని రెజోనెన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రెజోనెన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఘన విజయం వెనుక తమ విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు తమ ఫ్యాకల్టీ బోధన సామర్థ్యం మరియు విద్యార్థుల వట్ల శ్రద్ధ దాగి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు రెజోనెన్స్ యాజమాన్యం మరియు ఫ్యాకల్టీ అహర్నిశలు తమ వెంటే ఉండి తమకోసం శ్రమించి తాము విజయం సాధించేటా ప్రోత్సాహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజోనెన్స్ వరంగల్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఎ.ఒ. లెక్కల రమ్యరాజి రెడ్డి, అకడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో రామక్రిష్ణ విద్యార్థుల విజయకేతనం....



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర): శాతవాహన యూనివర్సిటీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ (ఆర్25) ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. బీఎస్సీ విభాగంలో ఈర్నాల శృతి 9.64 జిపిఏ, పిట్టల ప్రవళిక 9.48 జిపిఏ, నేమూరి స్పందన 9.08 జిపిఏ, సారా ముస్తాక్ హుస్సేన్ 9.08 జిపిఏ, క్రైరం కొండ కీర్తన 9.04 జిపిఏ, బీకాం విభాగంలో మామిడిపల్లి పల్లవి 8.88 జిపిఏ, ముస్కాన్ 8.88 జిపిఏ, ఇప్పకాయల హారిక 8.84 జిపిఏ, జేము హారిణి 8.84 జిపిఏ, రాచకొండ మాధవ్ 8.84 జిపిఏ, బిఎస్సి విభాగంలో కోదూరి రేణుక 8.76 జిపిఏ, శివరాత్రి వైష్ణవి 8.64 జిపిఏ, ధ్యావనపల్లి హర్షిత 8.52 జిపిఏ, నాగెల్లి వర్ష 7.44 జిపిఏ, బి బి ఏ విభాగంలో బత్తిని శ్రావణి 7.0 జిపిఏ , గుగ్గిళ్ళ శివాని 6.28 జీపీఏ సాధించారు. జగిత్యాల జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామక్రిష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గాలి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బిజ్జాల ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# 40 వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన సాయి చరణ్ గౌడ్ ను శాలువాతో సన్మానించిన ఆడే శీల



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు ఏ.సాయి చరణ్ గౌడ్ 40వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైనందుకు శాలువాతో సత్కరించిన గుడిహత్నూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆడే శీల.ఆమె వెంట మాజీ చైర్మన్ ముండే గణేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ససాని మాధవ్ , మోహితే మారుతీ, ఎంఐఎం మండల అధ్యక్షులు హర్షద్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సోలంకే భీవాజీ, సమీర్ ఖాన్, ఆడే జైపాల్, పవార్ ప్రకాష్, ఆడే క్రాంతి కుమార్ ఉన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,(విజన్ ఆంధ్ర) : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఈ సామాజిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద 'ష్యూర్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని' ఆయన జెండా ఊపి ప్రారంభించి సంస్థ రూపొందించిన అవగాహన కరపత్రాలను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు. ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని, ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'ష్యూర్' ఎన్జీవో చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ప్రచార రథం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో భాగంగా సంతకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, జిల్లా సంక్షేమ అధికారి కె. మిల్కా, జిల్లా అర్బన్ తాసిల్దార్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, సిబ్బంది సంపత్ కిరణ్, సౌజన్య, రామకృష్ణ, సూపర్వైజర్లు మరియు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నార్నూర్‌లో ఐసిటి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నార్నూర్ ,ఫిబ్రవరి 17,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సరస్వతి మహిళా సమైక్య భవనంలో స్వాశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిటి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, సాంకేతిక శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 'సమవేషి అజీవిక యోజన' పథకం అమలుపై అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, సే పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, డిఆర్డీఓ రవీందర్, స్థానిక సర్పంచ్ కావేరీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఫ్యాకల్టీ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ట్రైనీ అధికారుల బృందం మహబూబ్ నగర్‌లో పర్యటన




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): ఎం.సి. హెచ్ ఆర్. డి లో శిక్షణ పొందుతున్న 60 మంది గ్రూప్ 1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్ర స్థాయి పర్యటన శిక్షణలో భాగంగా మంగళ వారం మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాల ను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను,గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు. తొలుత గ్రూప్ 1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం,పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గత కొంత కాలంగా విద్యా , వైద్య రంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని, ఇది మంచి సంకేతమని అన్నారు జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయి, దీనితోపాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందనిన్నారు. శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లా లో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్త కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదని అన్నారు. "మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు" అని సూచించారు. సమాజంలోని పేదలు , బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్న చింత కుంట, అడ్డాకల్,కౌకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి తెలుసుకుంటారు అధికారులు తెలిపారు. 60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు, ట్రైనీ జైలర్లు , తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఏ నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

## 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పనులపై పరిశీలన...

### ధర్మపురి, రాయపట్నం, కోటిలింగాల గోదావరి నది పుష్కరఘాట్లను పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్...





జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా లోని గోదావరి నది తీరంలోని ధర్మపురి, రాయపట్నం, కోటిలింగాల పుష్కర ఘాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, రోడ్లు, ఘాట్లు, విద్యుత్, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ధర్మపురి పట్టణానికి, కోటిలింగాల ఆలయాలకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, లింక్ రోడ్లు ఏర్పాట్లు, అవసరమైన చోట ఘాట్ల నిర్మాణం చేయాలని అధికారులకు వివరించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు ముందస్తుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒకే రోజు రెండు లక్షల పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ధర్మపురి పట్టణంలోని గోదావరి నది, గోదావరి నది ప్రాంత ఘాట్లను పుష్కర ప్రాంతాలను, రాయపట్నం, కోటిలింగాల పుష్కర ఘాట్లను, పరిశీలించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో వైద్య ఆరోగ్య శాఖ,పర్యాటక, పోలీసు శాఖ,నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో, ఈ.ఈ లు, డి.ఈ లు ధర్మపురి టెంపుల్ ఈవో, ఎమ్మార్వోలు , మున్సిపల్ కమిషనర్, ఎంపిడివోలు, ఏ.ఈ లు సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## సన్న వడ్ల పండించే రైతులకు ప్రభుత్వ శుభవార్త

### - సన్న రకం వడ్ల ధాన్యానికి బోనస్ రూ.514.36 కోట్లు విడుదల

### - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రభుత్వం వానాకాలం సీజన్ 2025 26లో రైతుల నుండి కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి బోనస్‌గా రూ. 514.36 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 2.17 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు బోనస్‌గా మొత్తం రూ. 1,939.58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 17,429 మంది రైతుల నుండి 91,039.600 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 17,257 మంది రైతుల ఖాతాల్లో రూ. 45.03 కోట్ల బోనస్ మొత్తాన్ని జమ చేయడం జరిగింది. మిగిలిన 172 మంది రైతులకు రూ. 0.49 లక్షల బోనస్ మొత్తాన్ని వచ్చే 23 రోజుల్లో జమ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడంతో పాటు సన్న వడ్ల సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ బోనస్‌ను అందజేస్తోంది. ఈ చర్య ద్వారా రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి...

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఏఎస్...







జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్ " సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయంతో పని చేసి ఈ ప్రక్రియను పారదర్శకంగా, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత, జగిత్యాల,కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త ఇళ్ల కోసం ఎదురు చూసే వారికి గుడ్‌న్యూస్



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): తెలంగాణలో ప్రభుత్వం నుంచి కొత్త ఇళ్ల కోసం ఎదురుచూసేవారికి శుభవార్త. త్వరలో ఇళ్ల నిర్మాణం మళ్లీ మొదలుకానుంది. రాష్ట్రంలోని ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో తెలంగాణలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం మళ్లీ మొదలుకానుంది. ఈ క్రమంలో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర నిధులు ఉపయోగపడనున్నాయి. తెలంగాణలో పూర్తైన డబుల్ బెడ్ రూం ఇళ్లకు కేంద్రం పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా తన వాటాను రిలీజ్ చేసేందుకు సిద్దమైంది. ఈ నిధులను అసంపూర్తిగా మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుని త్వరగా పూర్తి చేయనుంది. వీటిని కొత్త లబ్దిదారులకు అందించేందుకు మార్గం సుగమమైంది.

త్వరలో కేంద్రం నుంచి రూ.564 కోట్లు : డబుల్ బెడ్ రూం ఇళ్ల బకాయిలు త్వరలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి అందనున్నాయి. రూ.564 కోట్లు విడుదల చేసేందుకు కేంద్రం ఓకే చెప్పింది. ఇటీవల ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర అధికారులు కేంద్ర అర్బన్ హౌసింగ్ అధికారులను కలిసి బకాయిలు విడుదల చేయలని కోరారు. దీంతో కేంద్రం త్వరలోనే విడుదల చేసేందుకు హామీ ఇచ్చింది. తెలంగాణలో 1.45 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం స్టార్ట్ అవ్వగా.. వీటిల్లో ఇప్పటివరకు 60వేల ఇళ్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇక మరో 30వేలు పంపిణీకి సిద్ధంగా ఉండగా.. మిగతా ఇళ్లు నిర్మాణంలోనే ఉన్నాయి. నిధుల కొరత వల్ల ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. ఇప్పుడు కేంద్రం నుంచి వచ్చే నిధులతో ఆ ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులను అందించనున్నారు. సొత జాగా, సొంత ఇళ్లు లేనివారికి ఈ ఇళ్లను అందించనున్నారు.

రూల్స్ వల్ల ఇబ్బందులు : అయితే పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు రావాలంటే.. లబ్దిదారుల పేర్లు, ఇతర వివరాలన్నీ కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ముందు ఇళ్లను పూర్తి చేసి ఆ తర్వాత లబ్దిదారులకు అందించేవారు. ఇళ్లు కేటాయించిన తర్వాతే లబ్దిదారులకు పేర్లను పంపుతారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలను వేరుగా ఉండటంతో నిధులు అందలేదు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పోర్టల్‌లో వివరాలు అప్ లోడ్ చేయడంతో కేంద్రం నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కూడా కేంద్రం ప్రభుత్వం తన వాటాగా లబ్దిదారులకు అందిస్తోంది. దీని వల్ల తెలంగాణలో ఇళ్ల నిర్మాణం వేగవంతమయ్యే అవకాశముంది.

## పీఎం కిసాన్ : పీఎం కిసాన్ లబ్ధిదారులకు కేంద్రం తీపికబురు..!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' (PM`Kisan) పథకం కింద ఈ ఏడాదికి సంబంధించిన తొలి విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా 19వ విడత సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరటనిస్తూ, మార్చి మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నట్లు సమాచారం. ఏటా మూడు విడతల్లో రూ. 6,000 అందిస్తున్న ఈ పథకం ద్వారా, తాజాగా మరో రూ. 2,000 నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి చేరనున్నాయి.

PM`Kisan : పీఎం కిసాన్ లబ్ధిదారులకు కేంద్రం తీపికబురు

చిన్న మరియు సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకం ప్రస్తుతం 10 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు అండగా నిలుస్తోంది. వ్యవసాయ పనులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు ఈ నగదును రైతులు వినియోగించుకోవచ్చు. అయితే, ఈ నిధులు పొందే ప్రక్రియలో కేంద్రం పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగానే అనర్హులను ఏరివేస్తూ, కేవలం అర్హులైన రైతులకే ఈ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోంది.

ముఖ్యంగా మహిళా రైతులు కూడా ఈ పథకం ద్వారా పెద్ద ఎత్తున ప్రయోజనం పొందుతుండటం గమనార్హం.

బిపీఎం కిసాన్ సొమ్ము ఎటువంటి ఆటంకం లేకుండా ఖాతాలో జమ కావాలంటే రైతులు కొన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. లబ్ధిదారులు తమ ఈ-కేవైసీ (e`KYC) ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, అలాగే బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం (Aadhaar Seeding) చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ రెండు పనులు పూర్తి కాని పక్షంలో అర్హత ఉన్నప్పటికీ నగదు జమ అయ్యే అవకాశం ఉండదు. కాబట్టి, రైతులు తమ స్థితిని (Status) పీఎం కిసాన్ పోర్టల్‌లో సరిచూసుకొని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి..

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




ఖమ్మం, ఫిబ్రవరి- 17 ( విజన్ ఆంధ్ర ): ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూలి బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, తహశీల్దార్లు ఆనంతుల రమేష్, అరుణ, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో

ముథోల్:17ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా:ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో శిరీష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు పనులు చేసే చోట వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పనులు చేసే కూలీలు తప్పనిసరిగా ఫోటోను దిగాలని అన్నారు. ఎ లాంటి అవకతవకలు జరగకుండా ఫోటో క్యాప్చర్ ను దిగాలన్నారు. అనంతరం టిఏ, ఎఫ్ఏ లకు పలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చేయాలి

## పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా నేతల డిమాండ్

## - రాష్ట్ర బాధ్యులకు ఘన సత్కారం




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పీఆర్సీ నివేదికను సత్వరమే ప్రకటించి అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీలో వివిధ హోదాల్లో నూతనంగా నియామకమైన ఈ.హరినాథ్, అత్తర్ అహ్మద్, లయన్ అశ్విని చంద్రశేఖర్, ఆర్.గోపి కాంత్, సదా శివుడు, రాము లకు మంగళ వారం మహబూబ్ నగర్ లోని పి ఆర్ టి యు భవన్ లో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన స్థిరీకరణకు సంబంధించి పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి రెండున్నర ఏళ్ళు గడిచినా పిఆర్సీ అమలు చేయక పోవడం, పెండింగ్ లో ఉన్న అయిదు విడతల కరవు భత్యాలను( డి ఏ) సైతం ప్రకటించని కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జి పి ఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్, మెడికల్ బిల్లులను తక్షమే మంజూరు చేయాలని చేయాలని కోరారు. చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే కు సంబంధించి విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ను సత్వరమే అందజేయాలని కోరారు. అనంతరం పి ఆర్ టి యు మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు గా నియామకమైన ఈ హరినాథ్ , అత్తర్ అహ్మద్ , పి ఆర్ టి యు టి ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా కమిటీ సభ్యులు గా నియామకమైన లయన్ అశ్విని చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా నియామకమైన ఆర్.గోపి కాంత్ రెడ్డి, సదా శివుడు, రాము లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామ్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు జైపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, పురుషోత్తం, సతీష్ రెడ్డి,రాజశేఖర్ గౌడ్, అబ్దుల్ ఖాదర్, శ్రీధర్ గౌడ్, సత్య నారాయణ, అంజయ్య, యాదయ్య,కడ్తాల స్వామి, భాస్కర్, ఉదయ్ కుమార్, శ్రీకాంత యాదవ్, యాదయ్య, రాఘవేందర్,అరవింద్ శశిధర్, మధు సుధన్, వన్నాడ శ్రీనివాస్, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చటి పంట పొలాల్లో డ్రోన్ తో గులాబీ జెండాను ఎగరవేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జటప్రోలు లో పంట పొలాల్లో ఉన్న రైతులు రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు సైతం జై కేసీఆర్ జై కేసీఆర్ అంటూ జన్మదిన వేడుకలను తెలిపారు**

**కొల్లాపూర్ ,పెంట్లవెల్లి మండల కేంద్రాల్లో ర్యాలీతో పాటు హెల్త్ క్యాంపును నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా ఉంటాడు**



కొల్లాపూర్ ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : రైతుబంధువుడు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అలాగే పెంట్లవెల్లి మండలంలో పార్టీ నాయకులు హెల్త్ క్యాంపు నిర్వహించారు,జటప్రోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు డ్రోన్ తో గులాబీ జెండాను పచ్చటి పంట పొలాల్లో ఎగరవేసి జననేతకు జన్మదిన వేడుకలను తెలిపారు. పంట పొలాల్లో జెండాతో డ్రోన్ తిరుగు తుండగా పంట పొలాల్లో ఉన్న రైతులు కూలీలు వాహనదారులు జై కెసిఆర్ జై జై కేసీఆర్ అని నినాదాలు ఇస్తూ జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పదేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందజేసిన నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని వాళ్లు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఢిల్లీ మెడలను వంచి తెలంగాణను తీసుకొచ్చిన మహానేత మా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆయన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ భవనాలతో పాటు ఎస్పీ కార్యాలయాలు మెడికల్ కాలేజీలను నిర్మించాడని, సకాలంలో రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను రైతులకు అందజేసి రైతు బాంధవుడుగా పేరు తెచ్చుకున్న ఏకైక తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతాడని రైతులు కేసీఆర్ అభిమానులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ జన్మదినం వేడుకలలో కొల్లాపూర్ తాలూకాలో ఉన్న అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# రణరంగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ

**మళ్ళీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా**

**లాఠీఛార్జ్,రాళ్ల దాడిలో పోలీస్ కానిస్టేబుల్ , బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులకు గాయాలు**



మందమర్రి,ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ రాజకీయ సెగలు ముదరడంతో రణరంగంగా మారింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య మరోసారి వాయిదా పడింది.అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ శ్రేణుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలు క్యాతనపల్లిని రణరంగంగా మార్చాయి. ౹మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం బిఆర్ఎస్ సీపీఐ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే క్రమంలో ఆర్ఓబి వద్ద పోలీసుల బీఆర్ఎస్ మధ్య వాగ్వాదంతో కార్యకర్తలు జరిపిన రాళ్ల దాడిలో కాంగ్రెస్ నాయకుడు జావేద్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ౹పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేపట్టారు.దీనితో ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణాన్ని తలపించింది.


మంత్రి కారుపై దాడి: ఉద్రిక్తతల మధ్యే మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీల కార్లపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో వాహనాల అద్దాలు ధ్వంసం కావడంతో పరిస్థితి మరింత దిగజారింది.

ఎన్నిక వాయిదా: చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ సభ్యుల మధ్య చోటుచేసుకున్న తీవ్ర తోపులాట ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఎన్నికల అధికారి (ఎమ్మార్వో) ఈ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ౹పరస్పర దాడులతో శాంతిభద్రతలు క్షీణించడంతో వాయిదా వేసినట్లు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

## -రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్రత సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా మ్యాపింగ్ చేయాలని, బూత్ స్థాయి అధికారుల ఖాళీలను భర్తీ చేయాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆ దిశగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. ఓటరు జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని, మ్యాపింగ్ ప్రక్రియలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా సమర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఫారం 6, 7, 8 పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు ఆర్టిఐ




**సమాచారం ఇప్పించడమే అంతిమ లక్ష్యం**

**8 నెలల్లో 9వేల అప్పీళ్ల పరిష్కారం**

**13 శాఖల్లో జీరో పెండింగ్**

**రాష్ట్ర సమాచార కమిషనర్లు**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): అధికారుల్లో జవాబుదారి తనం పెంచేందుకు ఆర్టిఐ చట్టం దోహదం చేస్తుందని, దరఖాస్తుదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర సమాచార కమిషనర్లు పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, భోరెడ్డి అయోధ్య రెడ్డి, మోసినా పర్వీన్, దేశాల భోపాల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2025 మే 14న రాష్ట్ర సమాచార కమిషనర్లుగా తాము బాధ్యత తీసుకునే నాటికి 17 వేలా 808 రెండవ అప్పీళ్లు రాష్ట్ర కమిషన్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. 8 నెలల్లో ఇప్పటివరకు 15 జిల్లాలలో పర్యటించి అక్కడే వాదనలు విన్నామని తెలిపారు. ఇలా సుమారు 9 వేల అప్పీళ్లను పరిష్కరించామని అన్నారు. ఇంత త్వరగా అప్పీళ్లను పరిష్కరించడం దేశంలోనే మొదటిసారిగా పేర్కొన్నారు. 13 శాఖల్లో కేసుల సంఖ్య జీరోకి తెచ్చామని తెలిపారు. సగటున నెలకు 643 కేసులు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మిగిలిన జిల్లాల్లో పర్యటించి పెండింగ్ కేసులన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. అర్జీదారుకు సమాచారం ఇప్పించడమే కమిషన్ అంతిమ లక్ష్యమని తెలిపారు.

పి.ఐ.ఓలు, అప్పిలేట్ అధికారులకు అవగాహన కార్యక్రమం : ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం ప్రజల ప్రయోజనం కోసమేనని రాష్ట్ర సమాచార కమిషనర్లు తెలిపారు. ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులతో సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించారు. దరఖాస్తులు, ఫిర్యాదులు, పరిష్కారం, పెండింగ్ దరఖాస్తులు, పరిష్కారం కోసం తీసుకునే చర్యలపై పిఐఓలతో కమిషనర్లు చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ, కోరిన సమాచారం ఇవ్వడం, అప్పీళ్లు, పరిష్కారం వంటివి నిరంతర యజ్ఞం లాంటివని అన్నారు. దరఖాస్తుదారు కోరిన సమాచారం ఇవ్వడం ప్రభుత్వ అధికారుల తప్పనిసరి బాధ్యతని పేర్కొన్నారు. దరఖాస్తు దారుడు సమాచారం కోరినప్పుడు తప్పనిసరిగా జవాబు ఇవ్వాలని తెలిపారు. సెక్షన్ 20 ప్రకారం దరఖాస్తుదారునికి ఎటువంటి ప్రత్యుత్తరమూ ఇవ్వకపోతే సంబంధిత అధికారికి రోజుకు 250 రూపాయల అపరాధ రుసుము, క్రమశిక్షణ చర్యలు వంటివి తీసుకోబడతాయని తెలిపారు. దరఖాసుదారుడు కమిషన్ కు ఫిర్యాదు చేసిన సందర్భంలో అధికారులు తప్పనిసరిగా కమిషన్ ముందు హాజరు కావాలని, అధికారులు వారికి బదులుగా క్లర్కులను, ఇతర సిబ్బందిని పంపరాదని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, సంస్థలో ఆర్టిఐ కోసం ఒక ప్రత్యేక రోజు కేటాయించి ఆరో జు దరఖాస్తులన్నిటిని పరిష్కరించేలా చూసుకోవాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో ఆ కార్యాలయానికి సంబంధించిన ఫోర్ 4(1)ఎ సమాచారం ఎప్పుడూ డిస్ప్లే చేయాలని తెలిపారు ఆ సంస్థ లేదా కార్యాలయానికి వెబ్సైట్ ఉంటే వెబ్సైట్లోనూ 4(1)ఎ సమాచారం పొందుపరచాలని, ఈ సమాచారం తప్పనిసరి అని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు, అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

# పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాంటిది

**విజన్ ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సపల్ చైర్మన్ సియం.సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు**



గద్వాల ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ సి.యం.సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నిజాయితీగల వార్తలతో, నిర్మాణాత్మక విమర్శలతో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుంది. అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె. సురేష్, భాస్కర్, మహేంద్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ -2026 వార్షిక పరీక్షలను పకడ్బందీగా విధి నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య,రెవెన్యూ,పోలీసు, రవాణా,వైద్య ఆరోగ్యం,విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చ్ 16 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,471 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,366 సెకండ్ ఇయర్ 4,105 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు,డిపార్ట్మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూము ను పోలీస్ స్టేషన్ లోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ శంకర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి సునీత,విద్యా శాఖ సహాయ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి మహిళా సర్పంచులు అంకితభావంతో పని చేయాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17: పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మహిళా సర్పంచులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతలపై కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. ఐదు రోజులపాటు కొనసాగనున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో సమర్థవంతమైన పాలన అందించాలని సూచించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం వెనుక ఉన్న సదుద్దేశ్యాన్ని గుర్తుంచుకుని, ఆ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి తావివ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా తమ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ అందరి సమన్వయంతో గ్రామాల అభివృద్ధి సాధించాలన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ లోటుపాట్లను గుర్తించి వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారాల నిర్మూలనలో కూడా సర్పంచులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగిస్తే సమస్యల పరిష్కారం సులభమవుతుందని తెలిపారు. పన్నులు, స్థానిక వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచి, గ్రామాల్లో ప్రజోపయోగ పనులను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని కలెక్టర్ ప్రకటించారు. అదేవిధంగా ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన గంగాదేవిపల్లి గ్రామానికి అధ్యయన యాత్రగా పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీఎల్పీఓలు, మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు నాయకత్వం వహించాలి

## నూతన సర్పంచులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): కొత్తగూడెం: గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ కార్యక్రమం 17-02-2026 నుండి 21-02-2026 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. రెండవ విడతలో భాగంగా అశ్వరావుపేట దమ్మపేట దుమ్ముగూడెం ములకలపల్లి జూలూరుపాడు టేకులపల్లి ఇల్లందు లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన పరిపాలన విధానాలు బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం ఆర్థిక నిర్వహణ సామాజిక బాధ్యతలు




పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుద్ధ్యం రహదారులు, విద్యుత్ ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు టేకులపల్లి లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు. సర్పంచులు పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు. 18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బస్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల కులస్థులను ఆదుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ లో పొందిపర్చి 100 కోట్లు కేటాయించాలి

**నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అజీమొ ద్దీన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) పింజారి నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అజీమొ ద్దీన్ మాట్లాడుతు వెనుకబడిన దూదేకుల కులస్థులను ఆదుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ లో పొందిపర్చి 100 కోట్లు కేయించాలని,ప్రతి జిల్లా కేంద్రాలలో కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని నిర్మాణానికి నిధులు కేటాయించాలని.. ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని అలాగే కొకాపేట ఆత్మ గౌరవ భవన్ నిర్మాణం కు సంబంధించి నిధులు గత ప్రభుత్వం మంజూరు చేసిందని.. కానీ ఆగిపోయాయని అక్కడ ఇలాంటి నిర్మాణం జరగలేదని... కాబట్టి రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్లో ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టి మా సంఘానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, ట్రెజరర్ షేక్ చాంద్ పాషా, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, షేక్ సభనా బేగం రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ తది తరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రచార కార్యక్రమానికి ప్రత్యేకంగా 100 రోజులు ప్రచారానికి శ్రీకారం

**-కలెక్టర్ శ్రీమతి కే.హరిత**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్,సూర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో "బాల్య వివాహము భారత్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం" లో భాగంగా ఈ రోజు గౌరవ జిల్లా కలెక్టర్ కే హరిత తో కలిసి జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార వాహనం మైక్ సదుపాయంతో జిల్లాలోని గ్రామాలు, మండలాలు, గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించనుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాటి నివారణ కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, ప్రతి బాలబాలికకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహం చట్టపరంగా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈ 100



రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కాలేజీలు, గ్రామ సభలు, ఆశ్రమ పాఠశాలలు మరియు గిరిజన తండాలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి డిసిపిఓ మహేష్ , డిహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ శారద , స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్లు సంతోష్ కుమార్, ప్రభు, దేవాజి తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కోర్టు ఆదేశానుసారమే...భూదాన భూముల్లో పేదల ఇళ్లు

**న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి**
**పోలీసుల జోక్యం మానుకోవాలి**
**ఇళ్లస్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి**
**జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి**




ఖమ్మం, ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ): కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించబడిందని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటుందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ఒత్తిడి మేరకు పోలీసులు ఒత్తిడి చేసి పేదలను వెళ్లగొట్టాలని చూస్తే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. భూదాన భూములను అమ్మే హక్కు, కొనే హక్కు ఎవరికీ లేవని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా రాజకీయ నాయకులు, కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్సి, ఎస్టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి సాగు చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్

**జొన్న పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితుడు**
**92 గంజాయి మొక్కలు స్వాధీనం**
**స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 9.2 లక్షలు**
**బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**జైనథ్ సిఐ జి.శ్రావణ్**

బేల, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బేల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జైనథ్ సీఐ జి. శ్రావణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. తేదీ 16.02.2026 న విశ్వసనీయ సమాచారం మేరకు బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాత్నాల మండలం దౌనా గ్రామ శివారులో చెక్‌డ్యామ్ వెనుక అటవీ భూమిలో ఒక వ్యక్తి అక్రమంగా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడని సమాచారం అందింది. వెంటనే బేల ఎస్ఐ ఎల్. ప్రవీణ్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఆ వ్యవసాయ భూమిలో జొన్న పంట మధ్య అంతర పంటగా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 92 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అందులో 46 మొక్కలు పీకేసి కొంతవరకు ఎండబెట్టినవి, మిగతా 46 మొక్కలు నిలువుగా పెరిగినవి. స్వాధీనం చేసిన గంజాయి మొక్కల అంచనా విలువ సుమారు రూ.9,20,000/-గా ఉంటుంది.

ఈ కేసులో నిందితుడి పేరు: చంకటి బాపురావు ఏ చకటి బౌరావు ,




తండ్రి: భీమా, వయస్సు: 75 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: దౌనా గ్రామం, సాత్నాల మండలం. అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని పై క్రైమ్ నెంబర్ 44/2026, అండర్ సెక్షన్ ఎన్డీపీఎస్ యాక్ట్ 1985 సెక్షన్ 8(బి) ఆర్/ డబ్ల్యు 20(ఏ)(ఐ) ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎల్. ప్రవీణ్ ఎస్ ఐ బేల మరియు సిబ్బందిని అభినందించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సాగు, రవాణా, విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. గంజాయి సాగు పట్ల గంజాయి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు వారికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు.

# సంపూర్ణ అభియాన్ 2.0 లో భాగంగా నార్నూర్ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నార్నూర్ , ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సంపూర్ణత అభియాన్ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ఏప్రిల్ 14, 2026 నాటికి విజయవంతంగా పూర్తి చేయాలని లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 6 నెలల నుండి 6 ఏళ్ల లోపు పిల్లలకు అదనపు పోషకాహారం అందించడం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని మార్చి 15 నుండి ముమ్మరం చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు డేటా నమోదు కోసం కొత్త టాబ్లెట్లు పంపిణీ చేస్తామని, తద్వారా పర్యవేక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. సంపూర్ణ అభియాన్ 2.0 లో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ క్రింద నార్నూర్



మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అందరూ ప్రతిజ్ఞ చేసి అనంతరం సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, మహిళ సంఘాల సభ్యులు, మండల, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష విజయోత్సవ ర్యాలీ**
**పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు**
**ఆదిలాబాద్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తానన్న చైర్ పర్సన్**
**మద్దతిచ్చిన కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన అనూష**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,( విజన్ ఆంధ్ర) సెక్యులర్ పార్టీల మద్దతుతో మున్సిపల్ పీఠం గెలుచుకున్నామని మతోన్మాద పార్టీకి షాకిచ్చామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ బండారి అనూష విజయోత్సవ ర్యాలీలో కీలక నేతలందరితో కలిసి వారు పాల్గొన్నారు. అటు తనకు పదవి కట్టబెట్టిన బీఆర్ఎస్, ఎంఐఎం,స్వతంత్ర కౌన్సిల్ సభ్యులకు, ప్రజలకు కీలక పాత్ర పోషించిన నేతలకు అనూష కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డీసీసీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లగుండా కొనసాగింది. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల జై



కాంగ్రెస్ నినాదాలతో ర్యాలీ ఆసాంతం దద్దరిల్లింది. ర్యాలీ పొడువునా వాహనం పై నుండి మున్సిపల్ చైర్ పర్సన్ అనూష ప్రజలకు అభివాదం చేసారు. కాంగ్రెస్ శ్రేణులు కంది శ్రీనివాస రెడ్డిని అభిమానంతో తమ భుజానికెత్తుకుని నృత్యాలు చేసారు. ఆయన సైతం కండువా ఊపుతూ ఉత్సాహపరిచారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ గుండా శ్రేణులు కాంగ్రెస్ జెండాలు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయం ఏర్పాటుతో నైపుణ్యాభివృద్ధి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నార్నూర్ , ఫిబ్రవరి 17 , (విజన్ ఆంధ్ర): యువత, విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ గ్రంథాలయం మంచి అవకాశమని తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇది ఉపయోగకరమని చెప్పారు. డిజిటల్ యుగాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన సిస్టమ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ దేకో సంస్థ ద్వారా ఐదు ల్యాప్‌టాప్‌లు అందించబడినట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు, మోటివేషనల్ వీడియోలను ఉచితంగా వీక్షించవచ్చన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచాలని, గ్రామ పంచాయతీ సమన్వయంతో నిర్వహణ చేపట్టాలని సూచించారు. మండలంలో ఐటీ స్కిల్ సెంటర్, ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రామ్, త్వరలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత వ్యసనాలు, మొబైల్ దృష్టి మరల్చే అలవాట్లకు దూరంగా ఉండి వసతులను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడం వల్ల పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడగలరన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, సర్పంచ్ కావేరీ, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవో పుల్లారావు, తహసిల్దార్ రాజలింగు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చిట్ ఫండ్ లలో మీకు రావలసిన డబ్బుల కొరకై 7 రోజులలో ఫిర్యాదు చేసుకోగలరు

**డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ చిట్స్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజానీకానికి తెలియజేయనది ఏమనగా... జిల్లా రిజిస్ట్రార్, ఆదిలాబాద్ పరిధిలో కనకదుర్గ, అచల, భవితశ్రీ, అక్షర మరియు శుభనందిని చిట్ఫాండ్స్ ప్రవేట్ లిమిటెడ్ నందు చిట్టి వేసి, డబ్బులు తిరిగి పొందని ఖాతాదారులకు తెలియుజేయనది ఏమనగా.... మీకు రావలసిన డబ్బులు చెల్లించుటకు గాను మీ వద్ద గల రశీదులు మరియు తగిన ఆధారాలతో సహాయ చిట్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆదిలాబాద్ నందు ఈ యొక్క ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజులలోపు ఫిర్యాదు చేసుకోగలరని తెలియచేయుచున్నాము అని... డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఎం. రవీందర్ రావు కోరారు....

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

నిర్మల్, ఫిబ్రవరి 17,(విజన్ ఆంధ్రా) : ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు మంజూరైన వారి మార్కౌట్ పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

**అధికారులు ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (విజన్ ఆంధ్ర) హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, జిల్లా ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్, ఎన్నికల విభాగం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం - శ్రీనివాసులు

అనంతపురం ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఇందులో ఎంత మాత్రం నిజం లేదని విడపనకల్ మండల విద్యాశాఖ అధికారి, అనంతపురం డివిజన్ విద్యాశాఖ డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసే ఉద్యోగ ప్రయాణంలో ఏ చిన్న తప్పిదం లేకుండా నిక్కచ్చిగా ఎంత మాత్రం అవినీతి ఆరోపణలకు తావు లేకుండా పై అధికారుల ఆదేశాల మేరకు పనిచేశామని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి తనపై ఫిర్యాదులు వెళ్లాయనే ఆరోపణలపై డిప్యూటీ డిఈఓ శ్రీనివాసులు ఆ వివరాలను జిల్లా అధికారులను అడిగితే పూర్తి సమాచారం లభిస్తుందని బదులిచ్చారు. ఎవరో కొందరు పనీపాట లేని వాళ్ళు ఇలాంటి అవస్తవాలను ప్రకటిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని తెలిపారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 17అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100% ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## ఔట్ డోర్ మీడియాపై సీఎం నిర్ణయం హర్షణీయం

**-తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం**

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా హోర్డింగ్ లకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఔట్ డోర్ మీడియాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల వైఖరిని కనబరచడం, జీవో నంబర్ 68 ను పునరాలోచించాలని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం స్వాగతించింది. ఔట్ డోర్ ప్రకటనల పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వేలాది కుటుంబాలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా జీవో నంబర్ 68 ఉందని తెలిపింది. ఈ నిర్ణయం సమతుల్య అభివృద్ధి, న్యాయమైన నియంత్రణ, అనుబంధ రంగాలలో ఉపాధి రక్షణకు ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. సంక్షేమ పథకాలు, ప్రజారోగ్య ప్రచారాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర ప్రకటనల గురించి అవగాహన కల్పించడం నుండి, రాష్ట్ర వ్యాప్తంగా తమ హోర్డింగ్ ప్రకటనల ప్రచారాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సందేశాలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడంలో తమ పరిశ్రమ నిరంతరం మద్దతును అందించిందని తెలిపింది. అదే సమయంలో పెండింగ్ లో ఉన్న ప్రకటన పన్నులు, బకాయిల వసూలు కోసం ఒక నిర్మాణాత్మక యంత్రాంగాన్ని సులభతరం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. పారదర్శకమైన చట్టన్ని ఏర్పాటు చేస్తే, చట్టబద్ధమైన బకాయిలను క్లియర్ చేయడంలో తమ సభ్యులు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపింది.

# సేవాలాల్ చూపిన మార్గం అందరికీ మార్గదర్శకం

## -జిల్లా కలెక్టర్ కె.హరిత





ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): సంత్ సేవాలాల్ చూపిన మార్గం అందరికీ మార్గదర్శకమని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో గిరిజన సంక్షేమ శాఖ, సేవాలాల్ జయంతి నిర్వహణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్గురు సంత్ సేవాలాల్ 20087వ జయంతి కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని, బంజారా సమాజాభివృద్ధికి విశేష కృషి చేశారని, భారతీయ సామాజిక సంఘసంస్కర్తగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. గిరిజనులు విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉంటారని, సమస్త జీవకోటికి మాతృరూపం తల్లిగా వెలసిన అమ్మ భవాని ని పూజించాలని బోధించారు. హింస పాపమని, మత్తు, ధూమపానానికి దూరంగా ఉండాలని తెలిపారు. సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా యావత్ ప్రజలందరికీ ఆదర్శ పురుషుడిగా ఆచరణీయ మార్గాన్ని అనుసరించారని, మహానుభావులు ఇచ్చిన స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో బంజారా భవన్, సేవాలాల్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, బంజారా పెద్దలు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్ పరిధిలోని వైట్ ఫీల్డ్‌లో గల శ్రీ రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై డీసీ బాలకృష్ణ ట్రాఫిక్ సిఐ సురేష్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ వైట్ ఫీల్డ్ కాలనీ వాసుల విజ్ఞప్తి మెరుకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని, వైట్ ఫీల్డ్ రామాలయం దేవాలయం నుండి అంజయ్య నగర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారుఅని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలిసి పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినదిఅని, సాఫ్ట్ వెర్ ఉద్యోగులు,పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని , రోడ్డు ఆక్రమణ ల పై ఉక్కుపాదం తో తొలగిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని వైట్ ఫీల్డ్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని,రోడ్లు, డ్రైనేజి, స్ట్రీట్ లైట్స్ మరియు ఇతర మౌలిక వసతుల పై అసోసియేషన్ సభ్యులతో చర్చించడం జరిగినది అని అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అవసరమున్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి .అధికారులు ఈ. ఈ.గోవర్ధన్,డిఈ దుర్గాప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఏసీపీకరుణాకర్, టి పి ఎస్ సంతోషరూపదేవి, ఏఈ మన్యం, ఎస్. ఆర్. పి.కిరణ్ మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జనగామ చైర్ పర్సన్‌గా బాలమణి

## -వైస్ చైర్మన్‌గా పర్వతాలు

## -లాటరీ పద్ధతిలో ఎన్నిక





జనగామ: ఎట్టకేలకు జనగామ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెరి 16 ఓట్లు రాగ లాటరీ పద్ధతిలో ఎన్నికను నిర్వహించారు. 22వ వార్డు నుండి పోటీచేసి గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడకంచి బాలమణి చైర్ పర్సన్ గా ఎన్నిక కాగా 23వ వార్డు నుండి ఇండిపెండెంట్ గా గెలిచిన భూష పర్వతాలు బిఆర్ఎస్ మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యాడు. వైస్ చైర్మన్ ఎన్నికను కూడా డ్రా పద్ధతిలో నిర్వహించారు. ఇకపోతే చైర్ పర్సన్ బాలమణికి ఇద్దరు ఇండిపెండెంట్లు మారబోయిన పాండు, మిద్దెపాక భాస్కర్, సీపీఎం అభ్యర్థి బూడిద జ్యోతి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎక్స్ అఫీషియల్ ఓటుతో సహా మొత్తం 16 ఓట్లు వచ్చాయి. అలాగే బిఆర్ ఎస్ నుండి చైర్మన్ పీఠం కోసం పోటీ పడిన గోపగోని సుగుణాకర్ కు ఇద్దరు ఇండిపెండెంట్లు చందుపట్ల మంజుల,భూష పర్వతాలు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎక్స్ అఫీషియో ఓటుతో కలుపుకొని మొత్తం 16 ఓట్ల వచ్చాయి. కాంగ్రెస్,బిఆర్ ఎస్ అభ్యర్థులు ఇద్దరికీ చెరి సమానంగా 16 ఓట్ల చొప్పున రాగా రిటర్నింగ్ అధికారి గోపిరామ్ లాటరీ పద్ధతిని పాటించి ఎన్నిక పూర్తి చేశాడు. చైర్ పర్సన్ గా బాలమణిని పేరును 15వ వార్డు అభ్యర్థి మారబోయిన పాండు సూచించగా,25వ వార్డు సభ్యుడు పాముకుంట్ల ప్రసాద్ బలపరిచాడు. ఆ తర్వాత బిఆర్ఎస్ అభ్యర్థి గోపగోని సుగుణాకర్ పేరును 17వ వార్డు అభ్యర్థి ఊడుగుల కిష్టయ్య సూచించాగ, 9వ వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నెల బలపరిచారు. ఇద్దరికీ సమాన ఓట్లు ఉండడంతో బాలమణి పేరున 5 చీటీలు,గోపగోని సుగుణాకర్ పేరుతో 5 చీటీలు డ్రాలో వేసి తీయగా బాలమణిని చైర్ పర్సన్ పీఠం వరించింది. ఆ తరువాత వైస్ చైర్మన్ ఎన్నికను కూడా ఇదే పద్ధతిలో నిర్వహించగా భూష పర్వతాలను అదృష్టం తట్టింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి చైర్ పర్సన్ సీటు, వైస్ చైర్మన్ సీటు బిఆర్ఎస్ పార్టీకి దక్కాయి. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల చేత రిటర్నింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించి వారికి ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎట్టకేలకు ఈ ప్రక్రియ ముగియడంతో అటు పోలీసు,ఇటు రెవెన్యూ అధికారులు సహా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జేఈఈ ఎంట్రెన్స్‌లో జాగృతి కాలేజ్ ప్రభంజనం

## విద్యార్థులను అభినందించిన జాగృతి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంబటి వినోద్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ ఎంట్రెన్స్ ఫలితాల్లో జాగృతి కాలేజ్ చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని జాగృతి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంబటి వినోద్ తెలిపారు. జేఈఈ ప్రవేశ పరీక్షలో వివిధ క్యాటగిరీల్లో జాగృతి కాలేజ్ చెందిన సిహెచ్ అర్జున్ 91.69 గణేష్ 90.12,జయంతి 89.62, శ్రీ లేఖ 82.62 సాయి శివాని 80.92 లు ఉత్తమ ప్రతిభను సాధించారని తెలిపారు. జేఈఈ 2026 సంవత్సరం అడ్వాన్స్ పరీక్షలో 27 మంది పరీక్షలు రాయగా అన్ని కేటగిరీల్లో 16 మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరిస్తూ విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమైన ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అంబటి వినోద్ వెల్లడించారు. పటిష్టమైన ప్రణాళికతో జాగృతి జూనియర్ కాలేజీ, ఎంసెట్, ఐఐటీల్లో విద్యనందిస్తూ.. ఏటా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెగ్యులర్ ఇంటర్ విద్యతో పాటు జేఈఈ, నీట్, ఎంసెట్,బ్యాచులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాధారణ విద్యార్థులతో రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాం అన్నారు. రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కాలేజీ యజమాన్యం సభ్యులు డాక్టర్ అంబాటి వినోద్, శ్యాం కుమార్, సత్యనారాయణ, భాస్కర్,అధ్యాపక బృందం, కాలేజీ సిబ్బంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

# శ్రీశ్రీశ్రీ సద్గురు వెంకట ఖ్వాజ అప్పగారి 40వ వార్షికోత్సవ వేడుకలలో గంధం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**ఘనంగా కేసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు**





అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర ): వట్ పల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు వెంకట ఖ్వాజ అప్పగారి 40వ వార్షికోత్సవ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి పాల్గొని అప్పగారికి గంధం, పూలు, చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేతులు మీదగా వట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వరం చైర్మన్ వీరారెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి శివాజీరావు, మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు, మండల రైబస మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బుద్ధిరెడ్డి, బస్వరాజ్, నర్సిములు, మధు, ఖయ్యుమ్, మారుతిరావు, మల్లేశం, సర్పంచ్ లు వీరారెడ్డి, రామన్న పటేల్, నరేష్ గౌడ్, నర్సిములు, నాయకులు సుభాష్ గౌడ్, ధనివేందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఘని, ప్రభాకర్, ప్రకాష్, కిరణ్, మహేందర్ గౌడ్, మల్లయ్య, కిషన్ రావు, బాలాజీరావు,దశరథ్ యాదవ్,షాబోద్దీన్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, అఖిల్, దశరథ్, గుండయ్య, శ్రీనివాస్, పాషా, శ్రీకాంత్, సంగమేష్ గౌడ్, ఖలీల్, పార్టీ కార్యకర్తలు, కేసిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ను మాతృ మూర్తి గా చూసే ఏకైక ప్రధాని మోడీ

**బిజెపి మండల అధ్యక్షుడు భుఖ్య రమేష్.**
**భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారు.**
**కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్.**





జూలూరుపాడు ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న పలు గ్రామ పంచాయతీల లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన జూలూరుపాడు మండల బీజేపీ అధ్యక్షుడు భూక్యా రమేష్ ఫిబ్రవరి 17 మంగళవారం రోజు జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న కొమ్ముగూడెం , నర్సాపురం , కాకర్ల , గుండ్లరేవు , బేతాళ పాడు, సూరారం గ్రామాలకు చెందిన 50 మహిళా కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ , సిలిండర్లు బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ హాజరయ్యారు. లబ్ధిదారులకు తమ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి భారతదేశ చరిత్రలో బిజెపి పార్టీ ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని మరియు గ్రామీణ ప్రాంతాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు అలాగే వి బి జి రామ్-జి పథకం మీద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారలను ఖండించారు కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీకి ప్రజలలో ఉన్న విశ్వాసం పట్ల విషం చిమ్ముతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామారావు , ఉపాధ్యక్షుడు ధారావత్ బాలకిషన్ , యువమోర్చ అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు , గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి , కార్యదర్శి గూగులోత్ బాబూలాల్ , మనోహర్ పాల్గొన్నారు.

## రాంనగర్ లో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డితో కలిసి కాలనీ వాసుల విజయోత్సవ ర్యాలీ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన సురేందర్ రెడ్డితో రాంనగర్ కాలనీ వాసులు మంగళవారం విజయేత్సవర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బాణాసంచా కాల్చి సురేందర్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై విజయోత్సవ కేక్ కట్ చేయించారు .ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారం వచ్చినంత మాత్రాన ఎవరిని చిన్న చూపు చూడాలని సమస్యతో వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేస్తానన్నారు. తప్పుడు మార్గానికి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. వేదికపై మహిళలు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతం



చింతకాని, ఫిబ్రవరి 17: ( విజన్ ఆంధ్ర)మహాశివరాత్రి సందర్భంగా నేరడ గ్రామంలో నేతాజీ యువజన ఆధ్వర్యంలో గత 45 సంవత్సరాలుగా తిరునాళ్ల మహోత్సవం జరుపుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రెండు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలను ఏర్పాటు చేయటం జరిగిం దన్నారు ఈ క్రీడలు మూడు రోజులపాటు హోరా హోరీగా జరిగాయని, దాదాపు 30 జట్లు దాకా పాల్గొనడం ఆనందంగా ఉందని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం అనంతరం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు నేరడ సర్పంచ్ దూసరి నేతాజీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని, క్రీడల్లో గెలుపోవటములు సహజమని, యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని, క్రీడలతో పాటు చదువులోనూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టల తీసుకురావాలని అన్నారు. ఈ ఈ సందర్భంగా చింతకాని మండల మీడియా మిత్రులు గెలుపొందిన క్రీడాకారులకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# అవినీతిపరులెవరో తేల్చుకుందాం ,షబ్బీర్ అలీ బయటకురా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సవాల్

## - నా వాహనం చెక్ చేస్తారా ఇకపై పోలీసులకు ఉరుకులు పరుగులే - ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): అవినీతిపరులెవరో తేల్చుకుందామని.. షబ్బీర్అలీ బయటకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.అవినీతిపరులెవరో.. నిజాయితీపరులెవరో తేల్చుకుందామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీకి సవాల్ విసిరారు. షబ్బీర్ అలీపై తీవ్ర పరుష పదజాలంతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. 'తనపై అవినీతి ఆరోపణలు చేసిన ముసలి నక్క షబ్బీర్ అలీ' అని వ్యాఖ్యానించారు. షబ్బీర్ వయసుకు గౌరవమిచ్చి ఇన్నాళ్లు ఏమి అనకుండా ఊరుకున్నానని, అనవసరంగా తన జోలికి వస్తే చరిత్ర మొత్తం బయట పెడతానని హెచ్చరించారు. దొంగ కలప, దొంగ సారాయి అమ్ముకున్న చరిత్ర షబ్బీర్ అలీది అని విమర్శించారు. 1989 కంటే ముందు ఆయన ఆస్తులు 1994 వచ్చే సరికి ఎలా పెరిగాయని ప్రశ్నించారు. 1989లో ఊరూరా తిరిగి, ప్రజలకు సేవచేసి గెలవలేదన్నారు. ఆయనకు తొమ్మిది సార్లు అవకాశం ఇస్తే 1989, 2004లో మాత్రమే గెలిచారని ఎద్దేవా చేశారు. 2009లో ఎల్లారెడ్డి వెళ్లి షబ్బీర్ ఓటమి పాలయ్యారని.. మొన్న నిజామాబాద్ వెళ్లి కూడా ఓడిపోయారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ఎలక్షన్ అంటే ఖర్చులని, ఆయనకు మాత్రం ఎలక్షన్ అంటే కలెక్షన్ అని ఎద్దేవా చేశారు. ఐదంతస్తుల భవనం అనుమతి లేకుండా కట్టారని, ఫైర్ ఇంజన్ కూడా ఇంటి చుట్టూ తిరిగే పరిస్థితి లేదన్నారు. ఆయనకు హిందీ తప్ప తెలుగు సరిగ్గా రాదని, ఇంగ్లీష్ అయితే అసలే రాదన్నారు. కామారెడ్డికి పట్టిన శని ఆయన అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ టికెట్ విషయంలో డబ్బులు ఎవరిచ్చారో, ఎక్కడిచ్చారో షబ్బీర్ అలీ చెప్పాలని డిమాండ్ చేశారు. తాను నా కుటుంబంతో ఎక్కడికైనా వస్తానని, ఆయన తన భార్య, పిల్లలను తీసుకుని రావాలని సవాల్ చేశారు. నా వైపు తప్పుంటే గుండు గీయించుకుని మీసం లేకుండా.. డిగ్రీ కళాశాలకు సంబంధించి ఒక్క గజం భూమి తాము అమ్ముకున్నామని తేలినా గుండు గీయించుకుని మీసం లేకుండా



తిరుగుతానని అన్నారు. అరోరా కాలేజీ దోస్తు ఎవరో.. ధర్నా చేయించింది ఎవరో అందరికీ తెలుసన్నారు. షబ్బీర్ అలీ చేసిన ఆరోపణలపై మసీదు ఎక్కాలన్నారు. కేఆర్ రాజిరెడ్డి భూములు కబ్జాలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకు న్నారని విమర్శించారు. నేను ఉన్నంతకాలం నీకు ఆ భూములు ఎలా దక్కుతాయో చూస్తానని సవాల్ చేశారు. కైలాస్ శ్రీనివాస్ నుంచి మొదలుకుని మామిండ్ల లక్ష్మి, పిప్పిరి సుష్మ, గడ్డం ఇందుప్రియ వరకు ఛైర్మన్ పదవులు ఇవ్వడానికి డబ్బులు తీసుకున్న చరిత్ర షబ్బీర్ అలీదని ఆరోపించారు. ప్రస్తుతం ఇప్ప ఉమారాణి బలైందన్నారు. ఛైర్మన్ నిట్టు జాహ్నవిని పదవి నుంచి దింపేందుకు ఏం చేశారో తెలుసన్నారు. షబ్బీర్ అలీకి సరైన మొగుళ్లు అంటే తాను, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావేనని తెలిపారు. "హైదరాబాద్‌లో రూ.100 కోట్ల స్కామ్ చేసిన షబ్బీర్ అలీ దొంగల నాయకుడన్నారు. ఇలాంటి దొంగను పక్కన పెట్టుకోవద్దని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పినట్టు రమణారెడ్డి గుర్తు చేశారు. తాను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ లాంటి మెతక మనిషిని కాదని, ఎక్కడికి వస్తావో రా.. చూసుకుందామన్నారు. షబ్బీర్ అలీ పీఏగా చెప్పుకొనే షాబాజ్ ఎవరని ప్రశ్నించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడానికి ఎంతెంత తీసుకుం టారో షాబాజ్ ఫోన్‌పే చెక్ చేస్తే మొత్తం బయటపడుతుందన్నారు. ఎవరెవరి దగ్గర ఎంత తీసుకున్నారో మొత్తం ఇచ్చేయాలని, లేకపోతే కామారెడ్డిలో మరొక ప్రజా దర్బార్ మొదలవుతుందని హెచ్చరించారు. అమృత్ స్కీం, రైల్వే స్టేషన్ నిధులు కాకుండా తాను కామారెడ్డికి రూ.100 కోట్లు తెచ్చానని, కానీ ఎక్కడ కూడా చెప్పుకోలేదని, చెప్తే అధికారులను ఇబ్బందులకు గురిచేస్తారని ఆగిపోయానన్నారు. ఇందిరాచౌక్‌లో ఇందిరా గాంధీ విగ్రహం పెట్టేందుకు కూడా రూ.20 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు.ఇకపై షబ్బీర్ అలీ ఆగడాలు సాగనివ్వను..ఇకపై షబ్బీర్ అలీ ఆగడాలు సాగనివ్వనని, ఆయనకు ఏ అధికారి సపోర్ట్ చేస్తాడో చూస్తానని ఎమ్మెల్యే కేవీఆర్ అన్నారు. అన్ని గ్రామాలకు తిరుగుతానని, ఎవరు అడ్డువస్తారో చూస్తానన్నారు. ఇకనుంచి యుద్ధమేనని ఎంత మందితో వస్తారో చూస్తాన్నారు. షబ్బీర్ అలీ కొడుకు రేప్ కేసు, వాళ్లు చేసే దందాలు, కబ్జాలన్నీ బయటకు తీస్తానని హెచ్చరించారు. తన విషయంలో ఇప్పటిదాకా పోలీసులకు ఎలాంటి పని లేదని, ఇకపై ఉరుకులు పరుగులు పెడతార న్నారు. తనను ప్రజలు విస్మరించిన రోజు ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు."కామారెడ్డిలో దొంగల బ్యాచ్ అంతా కలిసి మున్సిపాలిటీని దక్కించు కున్నారని విమర్శించారు. మున్సిపల్ ఛైర్మన్ విషయంలో తాను బీఆర్ఎస్ వాళ్లను అడగలేదని.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారన్నారు. తాను అడిగింది లేనిది ముఖ్య నాయకులకు తెలుసని, దమ్ముంటే మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ముజీబొద్దీన్ ప్రెస్ మీట్ పెట్టి తాను అడగలేదని చెప్పాల న్నారు. కామారెడ్డి అభివృద్ధి జరగాలని, తాను ఒక మెట్టు దిగి ఇద్దరు ఒకటి కాకుండా చూడాలని ప్రయత్నించానని, అయినా ఒక్కటయ్యారన్నారు. తనవల్ల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కంటతడి పెట్టే పరిస్థితి రావద్దన్నారు. అలా జరగకుండా అవినీతి రహిత పాలన అందించాలని ఛైర్మన్, వైస్ ఛైర్మన్లకు సూచించారు. ఇద్దరిపై తనకు నమ్మకం ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల సుజాత భరత్ కుమార్, మోటూరు శ్రీకాంత్, బండారి నరేందర్ రెడ్డి, కుంట లక్ష్మారెడ్డి, ప్రీతి జైన్, కాసర్ల రాణి, భాను ప్రకాష్, రాహుల్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, వినోద రాజు పాటిల్ బిజెపి పార్టీకి చెందిన 16 మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో తెలంగాణ రాష్ట్ర ప్రదాత కు జన్మదిన వేడుకలు

**తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం అయిన కేసీఆర్.**
**జిల్లా సీనియర్ టీఆర్ఎస్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ.**
**తెలంగాణ తల్లి పెద్ద కొడుకు బాధ్యతలు నిర్వర్తించిన కేసీఆర్ .**
**లాకావత్ గిరిబాబు.**
**ప్రాణాలను అడ్డుపెట్టిన తెలంగాణ స్ఫూర్తి దాత కేసీఆర్.**
**మండల అధ్యక్షుడు చెపలమడుగు రామ్మూర్తి.**





జూలూరుపాడు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టిన తెలంగాణ తల్లి పెద్ద కొడుకు తెలంగాణ రాష్ట్ర ప్రదాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిపించారు. హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ లకావత్ గిరిబాబు జూలూరుపాడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ గారు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు పాల్గొని, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ గారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, యదలపల్లి వీరభద్రం, మూడు చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ సీతాకుమారి, మహిళా నాయకురాలు ధరావత్ దేవిక, ఉప సర్పంచులు బాదావత్ నరేష్, బత్తుల అశోక్, రెడ్డిబోయిన రాము, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రతాప్, తాళ్లూరి నవీన్, రాయపాటి వెంకటేశ్వర్లు, మార్కాపురి నరసింహారావు, చెంగల నరసింహారావు, ఇల్లంగి తిరుపతి, లకావత్ హేమ్లు, బోడా భోజ్య, మాచిన్ని శేషగిరిరావు, పోగుల నాగభూషణం, బోడా దేవా, బానోత్ బిక్కు బానోత్ చందర్, కిన్నెర నరసింహారావు, హరిలాల్, మోహన్, హనుమంతరావు, కుంజా రవికుమార్, దొడ్డ చలపతి, ఈసం వెంకటేశ్వర్లు, బచ్చల వంశీ, ముకేష్, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించాలన్నదే లక్ష్యం


**- టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్**
**- మమ్మల్ని ఓడగోట్టడానికి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తాం**
**- సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్ పీ వెంకటేష్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 విజన్ ఆంధ్ర బీసీల్లోని అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సముచితస్థానం కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచన చేసి అందరిని ఒప్పించి, మెప్పించి, అందరికీ నచ్చే విధంగా ముదిరాజ్ కులానికి చెందిన గుమాల మమతను మేయర్ గా ఖరారు చేయడం జరిగిందని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ ఇన్చార్జ్ ఎస్.వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేను , కాంగ్రెస్ పార్టీని నష్టం కలిగించాలనే కొంతమంది ఇంట్లోని అంతర్గత శక్తులు, బయటి శక్తులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. రాజ్యాధికారంలో అన్ని కులాలకు అవకాశం కల్పించాలన్నదే ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించాలని ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎన్పీ.వెంకటేశ్ మాట్లాడుతూ నా కూతురును ఓడగొట్టడానికి మా పార్టీ వాళ్లు డబ్బులు, మద్యం పంచారని ఆరోపించారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన వారిపై పార్టీ కచ్చితంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మేము ఫిర్యాదులు కూడా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సామాజిక న్యాయం పాటించి ముదిరాజ్, యాదవులకు సముచితస్థానం కల్పించినట్లు తెలిపారు. ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ నా భార్య మేయర్ అభ్యర్థి అనుకొని, ఓడగొట్టడానికి కొంతమంది పార్టీ వాళ్లే ప్రయత్నించారని ఆరోపించారు. మమ్మల్ని ఓడగొట్టడానికి చూసిన వారిపై ఏఐసీసీ, పీసీసీకి పిర్యాదు చేస్తామని అన్నారు. ఈ విషయమై రెండు, మూడు రోజుల్లో సీఎం, టీపీసీసీ అధ్యక్షుడునీ కలుస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు సీజే బెనహర్, సుభాష్ ఖత్రీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో "డిమాండ్స్ డే" పాటించిన ఆర్టీసీ ఉద్యోగులు

ఖమ్మం ఫిబ్రవరి17 (విజన్ ఆంధ్ర )తెలంగాణ ఆర్టీసీలో విద్యుత్తు బస్సుల ప్రవేశం ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ఆటంకంగా మారుతోంది.తాజాగా హైదరాబాద్ రీజియన్ లో విద్యుత్ బస్సులు రావడం వలన 65 మంది మెకానిక్ స్టాఫ్ అదనంగా ఉన్నారని వారు కండక్టర్,డ్రైవర్ లుగా పోవాలని వారి నుండి అంగీకారం కోరుతూ యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చారు.త్వరలో ఈ ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ప్రమాదం పొంచివుంది అనేది ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆందోళనగా ఉందిస్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర వ్యాప్త "డిమాండ్స్ డే"లో భాగంగా ఖమ్మం డిపో వద్ద డిపో కమిటీ ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కేనాయుడు) డిపో కమిటీ సహాయ కార్యదర్శి మద్దెల బాబు ల ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు బ్యాడ్జీలు ధరించి డిమాండ్స్ డే పాటించారు. మంగళవారం ఉదయం మొదటి షిఫ్టు నుండి ప్రారంభమైన డిమాండ్స్ డే కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్ డబ్ల్యూ ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్ పాల్గొని ప్రసంగిస్తూ,ఆర్టీసీలో విద్యుత్ బస్సుల ప్రవేశంతో రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడినట్లుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్ రీజియన్ లో ఎక్కువగా ఉన్నారని మెకానిక్ ఉద్యోగులను రీ కేటగిరజేషన్ చేయడానికి ఉద్యోగుల నుండి అంగీకారం కోరటం సహేతుకం కాదని,వెంటనే



యాజమాన్యం రీకేటగిరైజేషన్ ప్రతిపాదనలను విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ రీజియన్ లో మెకానిక్ రీ క్యాటగిరైజేషన్ ఆపాలని,విద్యుత్ బస్ ల విధానాన్ని ఆర్టీసీలకు అనుగుణంగా మార్చాలని,విద్యుత్ బస్ ల కొనుగోలు కు రాష్ట్ర బడ్జెట్ లో ఆర్టీసీకి నిధులు కేటాయించాలని,విద్యుత్ బస్సులు ఆర్టీసీ కే ఇచ్చి నడిపించాలని,ఖర్చు కు ఆదాయానికి మధ్య వచ్చే వయబిలిటీ గ్యాప్ ఫండ్ ను ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించాలని,ఆర్టీసీ కార్మికులు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులు డిమాండ్స్ డే సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.శంకర్,బుగ్గవీటి లింగమూర్తి, మాధవి, సంధ్యా రాణి,భాగ్యలక్ష్మి కాంతారావు, షేక్ మస్తాన్,నూనావత్ సైదులు, వెంకన్న,మంగతాయి,లక్ష్మి కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 23 వారాలకు జన్మించిన శిశువులను సైతం కాపాడవచ్చు

## శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో ప్రాణ రక్షణ.

## అవగాహన సదస్సులో హైటెక్‌సిటీ మెడికవర్ వైద్యుల వెల్లడి




కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): 23 వారాల్లో జన్మించిన శిశువులను కూడా కాపాడే అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు నియోనాటలిస్టు డాక్టర్ రవీందర్‌రెడ్డి, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధుమోహన్, గైనకాలజిస్టు డాక్టర్ భార్గవి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో హై రిస్క్ గర్భధారణల్లో నెలలు నిండకుండా జన్మించిన శిశువులకు ఆధునికి పరికరాలతో చేపడుతున్న నియోనాటల్ చికిత్స విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల మాట్లాడుతూ... హైరిస్క్ గర్భదారణ తల్లుల్లో ప్రతి నిమిషం విలువైనదేనని, 'గోల్డెన్ అవర్' కీలకమన్నారు. కరీంనగర్ వంటి ప్రాంతాల్లో హై రిస్క్ గర్భధారణలు మరియు నెలలు నిండకుండా జరిగే ప్రసవాల సందర్భాల్లో సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు నెలలు నిండకుండా జన్మిస్తుండగా, వీరిలో చాలామందికి జన్మించిన తొలి గంటలోనే "గోల్డెన్ అవర్" ప్రత్యేక నీయోనేటల్ చికిత్స అవసరం అవుతోందన్నారు. 23 ˙24 వారాల్లో జన్మించిన శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ మరియు నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్‌లో అత్యాధునిక ఎన్ఐసీయూ సదుపాయాలు, 24 గంటల నీయోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హై రిస్క్ గర్భధారణలు మరియు నవజాత శిశువుల సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన కేంద్రాలకు రిఫర్ చేస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉం టాయని అన్నారు. హైరిస్క్ గర్భధారణలను తొలిదశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. తీవ్రమైన రక్తహీనత, రక్తపోటు, మధుమేహం, శిశువు ఎదుగుదల లోపం వంటి సమస్యలు ప్రసవానికి ముందే సంకేతాలు చూపుతాయని చెప్పారు. గర్భధారణ సమయంలో లేదా జన్మించిన వెంటనే గుర్తించి, పుట్టుకతో శస్త్రచికిత్స అవసరమైన సమస్యలను ప్రసూతి , నీయోనేటాలజిస్టు, పీడియాట్రిక్ సర్జన్ల సమన్వయంతో సురక్షితంగా చికిత్స చేయవచ్చని చెప్పారు. హైటెక్‌సిటీ మెడికవర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయం అందుబాటులో ఉందని తెలిపారు. కరీంనగర్ మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ హెడ్ కోట కర్నాకర్, హెచ్ ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ తెలంగాణ, మహారాష్ట్రలో ప్రభంజనం

**ఐఐటి జేఈఈ మెయిన్స్ - 2026**
**మొదటి విడత పరీక్ష ఫలితాలలో**
**"అల్ఫోర్స్" కు పర్సంటైల్ పంట.**
**అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి.**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): ఐఐటి జేఈఈ మెయిన్స్ – 2026 మొదటి విడత పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. మంగళవారం అల్ఫోర్స్ కొత్తపల్లి బ్రాంచ్ లో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ ఫలితా లలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయస్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారని ఆయన పేర్కొ న్నారు. పర్సంటేజ్ సాధించిన వారి వివరాలు. సిహెచ్. లక్ష్మీ హాసిని 99.94 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా వి. శ్రేయాస్ రెడ్డి 99.83, కె.ధనుష్ 99.82, పటేల్ అక్షయ







99.74, బి.లిఖిత్ సాయి 99.6, ఏ. సత్య వర్ధన్ 99.6. జి.ఆశిష్ రెడ్డి 99.53, ఎన్. రత్న ప్రకాష్ 99.38, బి.శ్రీహాన్ 99.27 యు.అభినవ్ చౌదరి 99.25, ఎల్.ప్రణయ్నా రెడ్డి 99.13, వి.సుహాని 99.111 సాధించారు. 99 పర్సం టైల్ మరియు ఆపై 12 మంది విద్యార్థులు సాధించారు. 90 పర్సం టైల్ ఆపై 113 మంది విద్యార్థులు సాధించడం విశేషం,రెండవ విడత ఫలితాలలో కూడ మా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ మరియు విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు. రాబోయే ఐఐటి అకాడమీ నీట్ మరియు ఎంసెట్ లో కూడ మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుత ర్యాంకులు సాధిస్తారని విశ్వసిస్తున్నాను అని ఆయన వెల్లడించారు. ఐఐటి జేఈఈ మెయిన్ ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన మా అల్ఫోర్స్ ఆణిముత్యాలను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ( ఫిబ్రవరి 17): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కారే కావాలి అని కోరుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశాయని, పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మనసులను గెలుచుకుందని పేర్కొన్నారు. పోలీస్ అండ, డబ్బుల ప్రభావంతోనే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని ఆరోపించారు. డబ్బుల ప్రభావం, పోలీసుల అత్యుత్సాహం మధ్య వచ్చిన ప్రజా తీర్పును బిఆర్ఎస్ పార్టీ శిరసావహిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గారి సహకారంతో పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి వార్డుకు రూ. 8 కోట్లు మంజూరు చేసే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచిస్తున్నారుడ కెసిఆర్ గారి తిరిగి రాక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మల్ల గౌడ్, రామప్ప, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజాద్, యువత అధ్యక్షులు వాజిత్, శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, జలందర్, లాడే మనిలా మల్లేశం, నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పొన్న రాజేందర్ రెడ్డి, పొన్న దశరథ్ రెడ్డి, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో బీసీలను రాజకీయంగా అణిచివేత

## తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ ఆరోపణ



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు రెడ్ల మధ్య బీసీలు రాజకీయంగా అణచివేతకు గురి అవుతున్నారని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీ మహిళ సగర సంఘం సామాజిక వర్గానికి చెందిన చీర్ల రజని రాజీనామా చేయడం జరిగిందని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ ఆరోపించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సగర సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తున్న స్వర్గీయ చీర్ల కృష్ణయ్య తనయుడు చీర్ల విజయ్ చందర్ సతీమణి రజిని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మూడో వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిచిందని ఎన్నికల కంటే ముందు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని నమ్మించి వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి తో పాటు సీనియర్ మాజీమంత్రి పెద్దమనిషి ప్రస్తుతం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న జి చిన్నారెడ్డి ముగ్గురు రెడ్లు ఏకమై ఒక మహిళ బీసీ బిడ్డకు చైర్మన్ పదవి దక్కకుండా ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎక్కడ కూడా పనిచేయని వ్యక్తులకు మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల ఆయన తీవ్ర అసహనాన్ని ఆవేదనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొన్ని సంవత్సరాల పాటు ఏ పార్టీకి తొత్తుగా పని చేయకుండా నిబద్ధతతో నమ్మిన పార్టీలో కొనసాగుతూ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ అంటే చీర్ల కృష్ణయ్య అనే పేరు వనపర్తిలో ఉన్నప్పటికీ తమ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకుండా ముగ్గురు రెడ్లు మూడు ముక్కలాట రాజకీయాలు చేస్తూ కుట్రలు కుతంత్రాలు వర్గాలు వర్గ విభేదాలు ఉన్నట్లు నటిస్తూ చివరకు చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వకుండా అగ్రవర్ణాలకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఈ ముగ్గురు రెడ్లు నమ్మించి గొంతు కోసినట్లు ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. వనపర్తి నియోజకవర్గం లో గత కొన్ని సంవత్సరాల నుంచి రాజకీయంగా బీసీలను ఎరుగకుండా అణచివేస్తూ రెడ్ల రాజ్యం కొనసాగుతుందని ఇది ఎంతవరకు కొనసాగుతుందో తేల్చుకుంటామని హెచ్చరించారు. స్థానికులు కాకపోయినా ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి రాజకీయాలు చేస్తూ స్థానికులను రాజకీయంగా బొంద పెడుతున్నారని వనపర్తి స్థానికులకు రాజకీయంగా అవకాశం దక్కకుండా ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. ఒక గ్రామ ఎంపీటీసీగా గెలుపొందిన ఎమ్మెల్యే మండల పరిషత్ అధ్యక్షుడుగా పనిచేసి ఏకంగా శాసనసభలో బీసీ ఓట్లతో బీసీలను మభ్యపెట్టి మోసం చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది శాసనసభలో అడుగు పెట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో రాజకీయాలలో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని బీసీల పట్ల కపట ప్రేమ చూపించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను నమ్మించి మోసం చేస్తుందని అన్నారు. వనపర్తి లో బీసీలు రాజకీయంగా ఎదగకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారని ఓట్లు వేయించుకోవడం ఆ తర్వాత బీసీలను అణచివేయడం ఎన్నో సంవత్సరాల నుంచి ఈ చరిత్ర ఇక్కడ కొనసాగుతుందని త్వరలోనే ఈ చరిత్రకు స్వస్తి పలికే విధంగా బీసీ సమాజాన్ని ఏకం చేసి ఇక్కడ అగ్రవర్ణాల పెత్తనం రాజకీయాలను నడవకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. కేవలం ఓట్లు వేయడానికి బీసీలు ఓట్లు మావి సీట్లు మీకు అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. బిచ్చగాళ్ళ పదవులు బీసీలు తీసుకునే ప్రసక్తి లేదని అందుకే గంటసేపు లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలుపొందిన బీసీ ముద్దుబిడ్డ సగర సంఘం ఆడపిల్ల చీర్ల రజిని గంటసేపు లోనే తన రాజీనామా పత్రాన్ని ముఖంపై విసిరి పడేసిందని ఆయన పేర్కొన్నారు. డబ్బులకు అమ్ముడుపోతున్న నాయకులు అగ్రవర్ణాలకు పదవులు ఇస్తున్నారని కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని చైర్మన్ పదవి అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. చీకటి ఒప్పందాలతో ఎంతకాలం ఎన్ని రోజులు ఈ రాజకీయాలు చేస్తారని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. దమ్ముంటే వనపర్తి ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు బీసీల సత్తా చూపిస్తామని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ హెచ్చరించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల మున్సిపాలిటీ చైర్మన్ పదవి విషయంలో వనపర్తి ఎమ్మెల్యే తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి ముగ్గురు రెడ్ల పైన రేపటి నుంచి కార్యచరణ ప్రారంభిస్తామని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా సగర సంఘం నాయకులు తిరుపతయ్య సాగర్, చీర్ల విజయ్ చందర్, తో పాటు మరి కొంత మంది పాల్గొన్నారు.

## ఆహార నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ:జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర ): జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్‌పై ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా సంయుక్త తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తదితరులతో కలిసి కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన లైసెన్సులు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్‌పై ఫుడ్ సేఫ్టీ మరియు మున్సిపల్ అధికారుల సంయుక్త బృందాలతో వారానికి కనీసం మూడు రోజులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తనిఖీల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యత ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఫస్సై ) నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సులు, ఫస్సై లైసెన్సులు చెల్లుబాటు అయ్యేలా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేయాలని అన్నారు. హోటల్స్, హాస్టల్స్‌లో ఉపయోగించే తాగునీరు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, అవసరమైతే నీటి నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించాలని సూచించారు. ఆహార పదార్థాలతో పాటు వంటగదులు, నిల్వ గదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు విక్రయించే స్ట్రీట్ వెండర్లు తప్పనిసరిగా అనుమతులు, లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా హోటల్స్, తినుబండార కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, అవసరమైతే ఆహార నమూనాలను పరీక్షలకు పంపాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై రాజీ ఉండకూడదని, నిబంధనలు పాటించని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డీఈవో గిరిరాజ్ గౌడ్, డిసిఎస్ఓ వాజిద్ అలీ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలసి వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఇంకా వేగం పెరగాలని చెప్పారు. వేగంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి బిఎల్ఓతో రోజుకి 30 ఎంట్రీ లు టార్గెట్గా మ్యాపింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ సైతం బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయిం చాలని అన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తి లో మొత్తంగా ఇప్పటివరకు 65.94 శాతం పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా వనపర్తి మండలంలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో వ్యతిరేకంగా పనిచేసిన వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం

### - కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్.పి వెంకటేష్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ పార్టీకి నష్టం కలిగించే విధంగా పనిచేస్తున్న వ్యక్తులపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్ పి వెంకటేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేయర్ ఎన్నికలపై పార్టీ అధిష్టానం ఎమ్మెల్యేలు చేపట్టిన చర్యలపై వివరించారు. కార్పొరేటర్ల క్యాంపు శిబిరంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రతి కార్పొరేటర్ ను మేయర్ పదవి ఎంపిక పై అభిప్రాయం సేకరించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి సామాజిక స్పృహ తో నిర్ణయం తీసుకొని అన్ని పార్టీల ముఖ్య నాయకులతో చర్చించి మహబూబ్నగర్ మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేశారు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీలోనే ఉంటూ పార్టీ తరపున కార్పొరేటర్ గా ఫోన్ చేసిన అభ్యర్థులను ఓడ కొట్టడానికి ప్రత్యర్థి కార్పొరేట్ సభ్యులకు ఆర్థిక సాయం అందించి ఆయా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల కు వ్యతిరేకంగా ప్రచారం చేయించి పార్టీని ఓడగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో ఎన్నికల సందర్భంగా సురేందర్ రెడ్డి లక్ష్మణ్ యాదవ్ ఎంపీ వెంకటేష్ ఉన్న డివిజన్లో బిజెపికి టిఆర్ఎస్ అభ్యర్థులకు పార్టీలో ఉంటూ వ్యతిరేకులకు డబ్బులు పంపించారని, అభ్యర్థులకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టారని దుయ్యబట్టారు. 1952 నుంచి మహబూబ్నగర్ మున్సిపల్ గా మారిన తర్వాత మున్సిపల్ గ్రేడ్ పెరిగి అగ్రీడ్ అయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగడం అందులో రిజర్వేషన్ల ప్రకారం ఎంపిక కావడం చూసిన కొంతమంది నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిసి కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సిహెచ్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ... బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పాల్గొన్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మహబూబ్ నగర్, ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి ఫిబ్రవరి- 17 (విజన్ ఆంధ్ర ): ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ లు వీణ, పార్థ నరసింహా రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.